నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 20 ఫిబ్రవరి 2025 14 పేజీలు



# ల్యాబ్...లో రక్త "చరిత్ర"




- నియోజకవర్గంలో రక్తపరీక్షలతో వ్యాపారం
- ఆర్.ఎంపీ డాక్టర్లకో రేట్.... పేషెంట్‌కో రేటు
- రక్త పరీక్షల్లోనే నెలలో వేల రుపాయలు సంపాదిస్తున్న ఆర్ఎంపి పిఏపీ డాక్టర్లు
- రోగి రక్తాన్ని తాగుతున్న ల్యాబ్ నిర్వాహకులు
- ఆర్ఎంపి పిఎంపి నుండి, ఎంబిబిఎస్ ఎండి వరకు ప్రతి రక్త పరీక్షల్లో కమిషన్

సూర్య కోరుట్ల నియోజకవర్గం

మారుతున్న కాలంతోపాటు మనుషులకు ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యాయి. రోగమచ్చిందని వెళ్లిన ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రక్త పరీక్షల పేరుతో పిశాచుల్ల ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో వైద్యులు అందినకాడికి దోచుకుంటున్నారు. మాములు జ్వరం వచ్చిందని వెళితే లేనిపోని రక్త పరీక్షలు నిర్వహించి జేబు గుల్ల చేస్తున్నారు.దీనికి తోడు ల్యాబ్ ల నిర్వాహకులైతే ముడితే చాలు సిరిలు రాలుతున్నాయన్నంత చందంగా సంపాదిస్తున్నారు. ఏ ప్రాంతంలో ల్యాబ్ లు నిర్వహిస్తున్నారో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది. కోరుట్లలోనైతే ల్యాబ్ లకు కొదవే లేదు. ఆర్.ఎంపీ, పీఎంపీ వైద్యుల సహాకారంతో ల్యాబ్ లు కళకళలాడుతున్నాయి... 2లో..

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

వచ్చే నెలలో నిర్వహించనున్న ఇంటర్ పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. చీఫ్ సూపరిండెంట్ మినహా ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ప్రశ్నపత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ (మిగతా 2లో)

## జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- గంజాయి కిట్ల సాయంతో విస్తృతంగా తనిఖీలు
- గంజాయి కేసులను నిందితులపై పటిష్ట నిఘా
- 22 కేసుల్లో 48 మంది అరెస్ట్ 2.2 కిలోల గంజాయి స్వాధీనం



సూర్య రాజన్న సిరిసిల్ల.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి వినియోగం అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కోవలోనే అక్రమ రవాణా పై పటిష్ట నిఘా కొనసాగిస్తున్నామని,గతంలో గంజాయి కేసులలో నిందితులపై పోలీసుల నిఘా కొనసాగుతుందన్నారు. గంజాయి కిట్ల సహాయంతో అనుమానితులకు విస్తృతంగా (మిగతా 2లో)



## స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులు, కొత్త చెరువు, రైతు బజార్ పరిశీలన

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల పట్టణం నిత్యం పచ్చదనముతో పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మ నగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రహదారులు, బతుకమ్మ (మిగతా 2లో)

# ల్యాబ్..లో రక్త "చరిత్ర"



**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

**ఆర్.ఎంపీ..పీఎంపీ డాక్టర్లదే రాజ్యం.....**

నియోజకవర్గంలో ఉన్న ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ల కనుసన్నాలలో ల్యాబ్ లు నిర్వహిస్తున్నారు, 500 విలువచేసే రక్త పరీక్ష సదరు ఆర్ఎంపీ డాక్టర్లకు కేవలం 100 రూపాయలకు మాత్రమే ఇవ్వడం కొసమెరుపు. పేషంటు తీసుకు వెళ్లినప్పుడు పేషెంట్ కు సంబంధించిన రక్త పరీక్షలన్నీ ఓ బుక్కులో రాసుకొని పేషెంట్ తాలూకు కమిషన్ ను సదరు ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లకు పంపిస్తారు. లింపైడ్ ప్రొఫైల్ టెస్ట్ ఓ కిట్ ద్వారా చేయాలి, ఒక కిట్ ధర 300 వరకు ఉంటుంది కానీ అదే పరీక్ష ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ చెప్తే కేవలం 100 రూపాయలకు మాత్రమే చేస్తున్నారు, అది ఎలా సాధ్యమవుతుందో ఇప్పటికీ తెలియ రాలేదు, ఇదే టెస్టు రోగి వెళ్లినప్పుడు ఎనిమిది వందల నుండి వెయ్యి రూపాయలు తీసుకుంటారు అంటే ఒక్కో టెస్టుకు ఆర్ఎంపి పిఎంపి డాక్టర్లకు 70% కమిషన్ వస్తుందని అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ల్యాబ్ లో ల్యాబియింగ్....**

వాస్తవంగా ల్యాబ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ నిర్దేశించిన నియమావళి పాటించాల్సి ఉంటుంది ,కొన్ని ల్యాబ్ లవాళ్లు ప్యాకేజీ పేరుతో వేలల్లో దండుకుంటున్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రక్త పరీక్షల్లో సీబీపీ 200,లింపైడ్ ప్రొఫైల్ 500,ఎల్.టీ.ఎఫ్ 500,థైరాయిడ్ ప్రొఫైల్ 500,హెచ్.బీ.ఏ1సీ 500,యూరిన్ 50,ఏఆర్.ఎఫ్.టీకి 700,డెంగ్యూ పరీక్షలకు 900,ఎఫ్.ఎస్.హెచ్.1600,పీటీ ఐఎన్.ఆర్ కు 500,సిరమ్ ఎలక్ట్రోలైటిస్ 600,బిలిరుబిన్ 200,సీఆర్.పీ కి 500,ఏంపీ కి 200,వైడల్ టెస్ట్ కు 100,యూరిక్ ఆసిడ్ కు 200 వందలు తీసుకోవాలి.కానీ ఒక్కో ల్యాబ్ వాళ్లు ఒక్కో రకంగా తీసుకుంటున్నారు.ప్యాకేజీల పేరుతో కంప్లీట్ బాడీ పరీక్షలతో 3500నుండి ఐదువేల వరకు తీసుకుంటున్నారు.అయితే నియోజకవర్గంలో చాలా ల్యాబ్ లో ప్రభుత్వ నిబంధనలు పాటించడం ఎక్కడ కనిపించదు. ల్యాబ్ ఏర్పాటు చేయాలంటే నిబంధన ప్రకారం వైద్యులు తప్పనిసరిగా ఉండాలి, ప్రతి ల్యాబ్ వైద్యుని పర్యవేక్షణ నిర్వహించాలి. చిన్నపాటి ల్యాబ్ ఏర్పటు చేయాలన్న కనీసం ఎంబీబీఎస్ అర్హత వైద్యుడి పర్యవేక్షణలో ఉండాలి, పెద్ద స్థాయిలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహించాలనుకుంటే ,పెథాలజిస్ట్ రేడియాలజిస్ట్, మైక్రో బయాలజీ తదితర అర్హత గల వైద్యులు ఉండాలి. వీరికి సహాయకులుగా లాబ్ టెక్నీషియన్లు వ్యవహరించాల్సి ఉంటుంది. ల్యాబ్ నిర్వాహకులకు డిఎం ఎల్.టి డిప్లొమా బివిస్సి ఎం ఎల్ టి డిగ్రీ కోర్సు, ఎంఎస్సీ మైక్రో బయాలజీ పూర్తి చేసిన వ్యక్తులు నిర్వహించాల్సి ఉంటుంది, కానీ ఇతర ల్యాబ్ లో పనిచేసే వ్యక్తులు కొంతకాలం అనుభవం వచ్చాక సొంతంగా లాభం పెట్టుకోవడం, ఇరుకు గదుల్లో లాభం నిర్వహించడం జరుగుతుంది, ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వ అనుమతి పొందిన ప్రతి ల్యాబ్ వద్ద రోగనిర్ధారణ పరీక్షలు సంబంధించిన ఫీజు తెలియజేసే బోర్డు కూడా ప్రదర్శించడం లేదు, ఒకవేళ ప్రదర్శించినప్పటికీ బోర్డుపై ఒక డాక్టర్ పేరు ఉంటే ,పరీక్షలు మాత్రం ఇతర అర్హత లేని వ్యక్తులు చేస్తున్నారు, కొన్ని ల్యాబ్ కేంద్రాలు బోర్డులపై అసలు ఏ డాక్టర్ పర్యవేక్షణలో చేస్తున్నారని తెలియలేని పరిస్థితి ఏర్పడింది .ఇక చాలాచోట్ల రోగనిర్ధారణ పరీక్ష కేంద్రాల వద్ద సరిపడి పరికరాలు బయో మెడికల్ వేస్టేజ్, నిర్వహణ ఫర్నిచర్ ,తాగునీరు ,మూత్రశాలలు మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలం తదితర కనీస సౌకర్యాలు లేవంటే అతిశయోక్తి లేదు. ముఖ్యంగా మెట్పల్లి, కోరుట్ల పట్టణంలోని ల్యాబ్ లో సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు మాత్రం అధిక మొత్తంలో లాగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

**పరీక్షలకు బిల్లు లేదు....**

ఓ వ్యక్తి వ్యాధి బారిన పడిన పరిస్థితుల్లో వాస్తవంగా రోగనిర్ధారణ పరీక్షలు చేసిన కేంద్రాలు తాము ఏ పరీక్ష నిర్వహించిన అందుకు ఎంత తీసుకున్న వివరాలకు బిల్లు అందించాలి, కానీ నియోజకవర్గం లో ఎక్కడ కూడా బిల్లులు రిసిప్ట్ లు ఇచ్చిన దాఖలాలు ఎక్కడ కనిపించవు, ఈ క్రమంలో ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించిన వీరి దోపిడీ సాగుతూనే ఉంది. మరోవైపు అధికారులు సైతం నామమాత్రపు పరివేక్షణ జరుపుతుండడంతో అక్రమార్కులకు ఆడిందట పాడింది పాటగా మారింది. ఇటీవల జిల్లా మొత్తంలో వైరల్ ఫీవర్లు ఎక్కువ అయ్యాయి, మలేరియా ,టైఫాయిడ్ తదితర వ్యాధులు నిర్ధారణ పేరిట మెడికల్ ల్యాబ్ పరీక్షలు చేయించి డబ్బులు దండుకోవడం పరిపాటిక మారింది. నియోజకవర్గంలో వందల సంఖ్యలో ఇలాంటి ల్యాబ్ లు ఉండగా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.

**ఆ మందులు మా వద్ద మాత్రమే దొరుకుతాయి..**

అహో రామచంద్ర అంటూ ఇవన్నీ సమస్యలు భరించి మెడిసిన్ తీసుకుందామని వెళితే... ఏ ఆస్పత్రికి చెందిన వైద్యుడు ఆ ఆసుపత్రి మెడికల్ లో మాత్రమే దొరికే టాబ్లెట్లు మాత్రమే రాస్తున్నారు, వాస్తవానికి ప్రభుత్వ నిభందనల మేరకు వైద్యుడు ప్రిస్క్రిప్షన్ లో మందులు రాసేటప్పుడు అర్థమయ్యేట్టు రాయాలి,ఒకవేళ ఆ మందులు ఎక్కడైన తీసుకునే వీలుంటుంది.డాక్టర్ రాసినఆ ట్యాబ్లేట్స్ లు వేరే ఇతర ఏ మెడికల్ లో దొరకపోవడంతో గత్యంతరం లేక అదే మెడికల్లో కొనుగోలు చేస్తున్నారు, మూడు నెలల పాటు కోర్సు వాడాలన్నా కూడా కచ్చితంగా అదే మెడికల్ లో మెడిసిన్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది, డాక్టర్లు సూచించిన ప్రకారమే సదరు ఫార్మసీ కి చెందినవారు మెడిసిన్ అందిస్తారు .ఆ మెడిసిన్ కు ధర నిర్ణయిస్తారు, ధర ప్రకారము మెడిసిన్ అమ్ముతారు, ఇందులో కొన్ని బ్రాండ్ మెడిసిన్ ఉండగా, మరికొన్ని జనరిక్ మెడిసిన్ లను అమ్ముతారు.

**బిల్లులివ్వాలన్న తడపాల్సిందే...**

కొందరు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలలో ప్రతి సంవత్సరం వారి కుటుంబ సభ్యుల పేరిట ఇన్సూరెన్స్ డబ్బులు కడతారు వారి ఇంట్లో ఎవరికైనా ఏదైనా జబ్బు చేసినట్లయితే సదరు ఆసుపత్రి లో ఆ ఇన్సూరెన్స్ సదుపాయం ఉంటే ఉచితంగా వైద్యం చేయాలి ఒకవేళ లేకపోతే బిల్లు సమర్పిస్తే డబ్బులు వస్తాయి, అయితే చాలా ఆసుపత్రిలో ఇన్సూరెన్స్ కు సంబంధించిన ఆసుపత్రులు లేకపోవడంతో బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయి సదరు ఆసుపత్రి బిల్లులు పేషెంట్ కు ఉచితంగానే ఇవ్వాలి, కానీ బిల్లులు ఇచ్చినందుకు కూడా 2000 నుండి 3000 రూపాయల వరకు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**స్కానింగ్ మాయ...సగం హాంఫట్**

ఈ మధ్యకాలంలో ఓ యువకుడు బైక్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు, అతనికి చేతి, కాలివేలకు మాత్రమే గాయం అయ్యాయి .మోహంపై చిన్నపాటి గాయం కావడంతో అతను మెట్పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకోగా తలకు స్కానింగ్ రాశారు. అసలు తలకు దెబ్బ తగలలేదు అంటే, స్కానింగ్ ఎందుకు రాసారని అడగగ్గా, లో లోపల తగిలితే రక్తం గడ్డకట్టిపోయే ప్రమాదం ఉందని భయపెట్టించారు, ఆ వ్యక్తి భయపడుతూనే ఐదు వేలు వెచ్చించి తలకు స్కానింగ్ తీయించారు. అందులో ఏమి లేదని కేవలం పెయిన్ కిల్లర్ ఇచ్చి పంపించాడు, వచ్చిన పేషెంట్ కు ఏమి లేదని తెలిసి కూడా స్కానింగ్ లో నైనా డబ్బులు వస్తాయని సదరు డాక్టర్ స్కానింగ్ పంపించాడు.రిపోర్ట్ వచ్చాకా అన్నీ నార్మల్ గానే ఉన్నాయని తెలపడంతో పేషెంట్ అవక్కాయ్యాడు.ఇలా అందినకాడికి దోచుకుంటున్న వైద్యాధికారులు మాత్రం చూడిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు, జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల బలవంతపు వసూలను అరికట్టేందుకు అధికారులు ముందుకు రావాలని నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్లు నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

***(మొదటి పేజీ తరువాయి)***

కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో పరీక్షలు జరిగే తేదీల్లో ప్రత్యేక బస్సులను నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్ష వేళల్లో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరేలా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలని పోలీసులను కోరారు. వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5 నుండి 22 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ప్రథమ సంవత్సరం 17799, ద్వితీయ సంవత్సరానికి 17763 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మొత్తం 58 సెంటర్లు ఏర్పాటు చేశామని కరీంనగర్లో 37 సెంటర్లు ఉన్నాయని అన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ వచ్చే నెల 21 నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు జిల్లాలు 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 12,516 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆర్టీసీ, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

***(మొదటి పేజీ తరువాయి)***

టెస్టులు చేస్తూ గంజాయికి అలవాటు పడ్డ వారిని అరెస్టు చేస్తున్నామని,వారి ద్వారా గంజాయిని అమ్మకం చేస్తున్న వారిని కూడా పట్టుకుంటున్నామని ఆయన వెల్లడించారు.నార్కోటిక్స్ జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించడంతోపాటు గంజాయి వల్ల జరిగే అనర్థాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి విక్రయించినా,సాగు చేసినా, రవాణా చేసినా, సేవించినా వారి సమాచారం ఆర్ఎస్ న్యాబ్ ఫోన్ నెంబర్ 8712656392 కు అందించలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ వెల్లడించారు. గంజాయికి అలవాటు పడిన వారిని పోలీస్ డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం కూడా పై నంబర్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

## స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి

***(మొదటి పేజీ తరువాయి)***

ఘాట్ ను క్షేత్ర స్థాయిలో బుధవారం తనిఖీ చేశారు. సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని, కొత్త చెరువులోకి, ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని, పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని, లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల వెంట, ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పండుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా పట్టణంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశమై ఫిబ్రవరి 27న జరగనున్న కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి ఉపాధ్యాయులను కోరారు. తాను 32 సంవత్సరాల నుంచి విద్యా సేవలో కొనసాగి,ఎందరో భావి భారత విద్యార్థులను తయారు చేసి,వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధినిచ్చినటువంటి నన్ను చట్టసభలలో పంపినట్లయితే ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్,బీమా సౌకర్యం,ప్రైవేట్ విద్యాసంస్థల టీచర్లకు,కనీస వేతన చట్టం అమలు,పలు సమస్యలపై గొంతుకనై చట్టసభలలో వినిపిస్తానన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఎల్లవేళలా అందుబాటులో ఉండి.టీచర్ ఎమ్మెల్సీ వేతనాన్ని ఒక సంక్షేమ నిధిగా ఏర్పాటు చేస్తానన్నారు.అందుకే ఆశీర్వదించి తనను భారీ మెజార్టీతో ఎనిమిది (8)క్రమ సంఖ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బడ్జెట్ పాఠశాలల ప్రతినిధులు మొహమ్మద్ సికిందర్ ,జార్జి రెడ్డి,క్రాంతి కుమార్ ,కామేశ్వర్ రెడ్డి ,రాజిరెడ్డి ,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 20 ఫిబ్రవరి 2025



# మడేలేశ్వర స్వామికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివలింగ సహిత మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారు మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడలేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నామినేషన్ వేసిన సందర్భంలో స్వామి వారిని, దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. నా గెలుపులో రజకుల పాత్ర విడదీయ రానిదన్నారు. స్వామివారి ఆశీస్సులతో



ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు న్ననీ పేర్కొన్నారు. గుడి చెరువు, మూల వాగు లోకి మురికినీరు చేరకుండా 9 కోట్ల పైచిలుకు నిధులతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు.తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం ఎన్నికల కోడ్ ముగియగానే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి మహాశివరాత్రి ఆహ్వానం అందజేసి వేములవాడ ప్రజలు ఎంతో కాలంనుండి ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు భూసేకరణ కోసం నిధులు విడుదల చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడి పనుల విషయం ఆరా తీయడం జరిగిందని, గత ప్రభుత్వం లాగ పనుల్లో జాప్యం చేయకుండా ఆలయ విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని తెలిపారన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంలో చిత్త శుద్ధితో ఉంద న్నారు.గత ప్రభుత్వం లాగా ఆడంబరాలకు పోకుండా రాజన్న భక్తులకు మెరుగైన వసతులు, దర్శనం కల్పించేలా ఆలయ అభివృద్ధి చేపడతా మన్నారు. రానున్న రోజుల్లో వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.

# రత్నంపేటలో చత్రపతి శివాజీ జయంతి

**- మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

**సూర్య బోయినపల్లి**



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా బోయినిపల్లి మండలం రత్నపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుధవారం చత్రపతి శివాజి మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటం ఆయన చేసిన న్యాయం సమానత్వం సుపరిపాలన ఆయన యెక్క ఆదర్శాలు గుర్తించుకుంటరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థికి ఓటేయాలి

**సూర్య. ఇల్లంతకుంట**



బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మానకొండూరు అసెంబ్లీ ఇల్లంతకుంట 378వ బూతు అధ్యక్షుడు వజ్జపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అంజి రెడ్డి సీరియల్ నెంబర్ 1కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ లను కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, మండల ఉపాధ్యక్షులు గుంటి మహేష్, చిమ్మరగొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారున్నే ఎమ్మెల్సీగా గెలిపించండి

**- ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాసే వారినీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వీర్యం అవుతాయని ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్ అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక అభ్యర్థి వై.అశోక్ కుమార్ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకులను గెలిపించాలనీ,ధన రాజకీయాలను ఓడించాలని కోరారు.ఉపాధ్యాయ సమస్యల పట్ల అవగాహన ఉన్న తనకు ఓటు వేయాలని ఈరోజు రియల్



ఎస్టేట్ వ్యాపారులు,కార్పొరేట్ వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారు ఉపాధ్యాయులకు ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి లాభం చేయరని నష్టం చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.కార్పొరేట్ వారిని గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలను మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారని వారు ప్రశ్నించారు.35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చైర్మన్గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.ఈ సమావేశంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు పరకాల రవీందర్, ప్రధాన కార్యదర్శి జెంగిటి రాజు,ఎ స్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి అజయ్, బీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల రాజలింగం, సామల వివేకానంద, జబి, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సత్తు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం మహిళల నిరసన...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో త్రాగునీటి సమస్యలు రావడం లేదంటూ మహిళలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై బుధవారం నిరసన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్డు పనులు జరిగిన ప్పుడు పైప్ లైన్ పగిలి పోవడంతో కాలానికి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. నీటి సమస్యను అధికారులు పట్టించుకుని త్వరగా పనులు పూర్తి చేసి సమస్యలను తీర్చాలని కోరారు.

# కేటీఆర్ వీరాభిమానికి నిరాశేనా?

**సూర్య సిరిసిల్ల టౌన్**

ట్రేడ్ లైసెన్స్ కట్టలేదని ఓ చిరు వ్యాపారి దుకాణాన్ని మూసి వేయించిన సంఘటన సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది.కేటీఆర్ పేరుపై దుకాణం ఉండడంతో కలెక్టరే కావాలని మూయించారని బాధితులు ఆరోపిస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలో పర్యటించిన కలెక్టర్ బతుకమ్మ ఘాట్,రైతు బజార్ సందర్శన చేయగా అక్కడే కేటీఆర్ టీ స్టాల్ కనిపించింది.మున్సిపల్ సిబ్బందిని పిలిచి ట్రేడ్ లైసెన్స్ కట్టారా అని ఆరా తీశాడు.ట్రేడ్ లైసెన్స్ కట్టకపోతే మూసేయాలని ఆదేశాలు జారీ చేసి వెళ్ళిపోయారు.మున్సిపల్ సిబ్బంది వచ్చి టీ స్టాల్ మూయాలని ఆదేశాలు జారీ చేశారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన బత్తుల శ్రీనివాస్ గత కొద్ది సంవత్సరాలుగా బతుకమ్మ ఘాటు వద్ద టీ స్టాల్ పెట్టుకొని జీవనోపాధి



పొందుతున్నాడు.శ్రీనివాస్ కేటీఆర్ వీరాభిమాని కావడంతో కేటీఆర్ పేరు మీద టీ స్టాల్ పెట్టుకున్నాడు.బుధవారం ఉదయం కలెక్టర్ పర్యటనలో టీ స్టాల్ ను గమనించి వెళ్లిపోయిన తర్వాత మున్సిపల్ అధికారులు వచ్చి టీ స్టాను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.దీంతో బాధితులు తనకు ట్రేడ్ లైసెన్స్ అంటే ఏమిటో కూడా తెలియదని,మీరు చెప్తే కట్టడానికి సిద్ధంగా ఉన్నానని,కేవలం కేటీఆర్ బొమ్మ పెట్టుకున్నానని అక్కస్సుతో కలెక్టర్ ఈ విధంగా చేయడం సరికాదని తన ఉపాధి మీద దెబ్బతీయవొద్దని శ్రీనివాస్ వేడుకున్నాడు.ఇదిలా ఉండగా చిరు వ్యాపారి దుకాణాన్ని మూసివేయడంపై భారత రాష్ట్ర సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బతుకమ్మ ఘాటు వద్దకు చేరుకొని దగ్గరుండి దుకాణాన్ని తెరిపించి బాధితునికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అభిమానాన్ని సైతం ఓర్వలేని వ్యవస్థలో అధికారులు ఉండడం సిగ్గుచేటని,చిరు వ్యాపారుల మీద అధికారులు తమ ప్రతాపాన్ని చూపడం మంచిది కాదన్నారు.కేటీఆర్ పేరును చరిత్ర పుటాల్లో నుంచి చెరిపేయడం మీ తరం కాదని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి కేటీఆర్ అని అన్నారు.కలెక్టర్ స్పందించి చిరు వ్యాపారులపై ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కోరారు.

# మేనిఫెస్టోలోని హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- కంచర్ల రవి గౌడ్ డిమాండ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు 420 హామీలు చెప్పి గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో వృద్ధులకు 4000, మహిళలకు 2500 పెన్షన్స్ ను,యువతులకు స్కూటీలు,రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు.విద్యార్థుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. సమస్యలను గాలికి వదిలేసి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు. ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, శ్రీకాంత్, వెంకటేష్, రాజు, అక్రమ్, లక్ష్మణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు ఘన స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు యువజన కాంగ్రెస్ కార్యాలయం వద్ద స్వాగతం పలికిన, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్.ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి



శాలువాతో సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు.





# పట్టభద్రులూ...ఓటు వేసే విధానం ఇలా...

**సూర్య జగిత్యాల**

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ విధానం సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా ఉంటుంది. అభ్యర్థులకు ఎదురుగా బ్యాలెట్ పేపర్‌పై గుర్తులుండవు.వారి పేర్లు ఉంటాయి.ఓటర్ పేరుకు ఎదురుగా అంకెతోనే ఓటు వేయాలి. ఎలా వేయాలి,ఎలా వేయకూడదు అనేఅంశాలపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ పట్టభద్రుల సమాచారం కోసం తెలిపారు.

**- ఓటు ఎలా వేయాలి**

బ్యాలెట్ పేపర్ మీద అభ్యర్థుల పేర్లు,ఫోటోలు ఉంటాయి. ఓటరు మొదటి ప్రాధాన్యం ఇచ్చే వారికి అభ్యర్థుల ఎదురుగా 1,2,3 నంబర్లు లేదా రోమన్ అంకెలు వేయాలి. పోలింగ్ కేంద్రాల్లో ఇచ్చే పెన్ నే వాడాలి. కేంద్రంకు



వెళ్లెప్పుడు ఎన్నికల సంఘం పేర్కొన్న గుర్తింపు కార్డు తీసుకొని వెళ్ళాలి. భూత్ లోపలకు వెళ్లే ముందు పేరు సరిచూసుకొని సంతకం పెట్టాలి. భూత్ బయట ఓటర్ జాబితాలో పేరు, క్రమ సంఖ్య చూసుకోవాలి.

**- ఇలా వేయకూడదు**

1వేయకుండా మిగితా నెంబర్లు వేస్తే ఓటు చెల్లదు. మొదటి ప్రాధాన్యత యివ్వదలుచుకున్న అభ్యర్థి పేరుకు ఎదురుగా ఉన్న బ్రాకెట్ లో 1 నెంబర్ వేయాలి.అంకె వేయకుండా 2,3,ఇతర సంఖ్యలను వేయకూడదు.ఖచ్చితంగా 1 అంకె ఎవరికయినా వేయాలి. అభ్యర్థులు ఎక్కువ ఉంటే అందరికీ వేయాల్సిన అవసరం లేదు.ప్రాధాన్యత లో కొందరికి వేస్తే సరిపోతుంది. బ్యాలెట్ పత్రం లో టిక్ పెట్టడం,ఒకే ఆనే అక్షరాలు రాయకూడదు. లెక్కింపు విధానం ఇలా.. మొదట పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను తీసి వేస్తారు.చెల్లిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు సాధించిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు .ఏ అభ్యర్థికి 50 శాతం ఓట్లు రాకపోతే తక్కువ ఓట్లు సాధించిన వ్యక్తిని తొలగిస్తారు.తొలగించిన అభ్యర్థికి వచ్చిన రెండో ప్రాధాన్యత ఓట్లను మిగితా అభ్యర్థులకు బదిలీ చేస్తారు.ఈ ప్రక్రియను ఏ అభ్యర్థికి అయినా 50 శాతం ఓట్లు వచ్చే వరకు కొనసాగిస్తారు.

# నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో బుదవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ముందు వ్యక్తి తరువాత అని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, ఏఐసీసీ కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త నరేందర్ రెడ్డి గెలుపు కోసం పని చేయాలని సూచించారు.కొడిమ్యాల మండలం లో వన్ సైడ్‌గా ఓట్లు పడే విదంగా కృషి చేయాలని కోరారు. రాబోయే పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుంది అని అన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి ఎమ్మెల్సీ గ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, పీసీసీ కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్‌లు మేన్నెని రాజనర్సింగ రావు, బండ రవీందర్ రెడ్డి, చొప్పదండి మార్కేట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్,పిడుగు ప్రభాకర్ రెడ్డి, మళ్ళిఖార్జున్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివి

**- తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని  తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని 36 వ వార్డులో యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు.హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల సంతోష్, వీరభత్తిని అనిల్, పిసక నరేందర్ సుంకం సాయి, కొట్టూరి నిఖిల్, చెట్పల్లి పూర్ణచందర్, బవో ల్లాల శివ, వోల్లాల వినయ్, కట్ట శ్రీరామ్, హరి కార్తీక్, కూకటి మల్లేశం ఏనుగుర్తి రాజ్కుమార్, గంగిపల్లి సంతోష్, ఉప్పుల వెంకటరమణ,నాయకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మానసిక వికలాంగురాలిపై అత్యాచార నిందితునికి

# 20సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష, వేయి రూపాయల జరిమాన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మానసిక వికలాంగురాలైన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన  చెట్పల్లి నారాయణ అలియా స్ టోపీ నారాయణ అనే వ్యక్తికి 20 సంవత్స రాల కఠిన కారగార శిక్ష, వేయి జరిమాన విధి స్తూ, బాధిత బాలికలకు 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మల్యాల  పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు చెట్పల్లి  నారాయణ వయస్సు 55 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై  పోక్సో చట్టం కింద మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశా రు. మల్యాల సిఐ రమణ మూర్తి కేసును విచారించి ఫాస్ట్ ట్రాక్



స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా పబ్లిక్ ప్రాసి క్యూటర్, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయ మూర్తి నీలిమ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష  వేయి రూపాయల జరిమాన, బాధిత బాలికలకు 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సంద ర్భంగా ఎస్పి మాట్లాడుతూ  సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొ లేరని పోలీసులు, ప్రాసిక్యూషన్  వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా  జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి, సి ఎం ఎస్  ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ రాజు,కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ  అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా వి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రం పెగడపల్లి బతకపల్లి గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తరఫున విప్ గడప గడపన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో పోరాడుతాడని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, తాటిపర్తిశోభారాణి, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, ఎలగొండ కృష్ణ హరి, మద్దెల సుధీర్, పోచంపల్లి రవి, ఆవునుటి రవి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండ లంలోని మరేడు పల్లి గ్రామంలోని అంబటి మల్లన్న జాతరలో బుధ వారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిశాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెంధర్ రెడ్డి, బాలసాని మల్లేశం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

**సూర్య మల్లాపూర్**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి అన్నారు. నిజామ బాద్,ఆదిలాబాద్,కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టాభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లాపూర్ మండలంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని బిజెపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యూత్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటిన క్రీడాకారిణి

**సూర్య,రాయికల్**

11వ తెలంగాణ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో 2025 ఫిబ్రవరి 18,19 తేదీ జరిగినటువంటి అట్లాటిక్స్ ఈవెంట్స్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో కట్కాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మాదం వర్ష అండర్-16 లాంగ్ జంప్‌లో త్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా క్రీడాకారినీ నీ జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ అట్లాటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, శ్రీలత, మహేష్, సభ్యులు అభినందించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- నరేందర్ రెడ్డి గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలి - క్రమ సంఖ్య రెండులో నరేందర్ రెడ్డి కి మొదటి ఓటు ప్రాధాన్యత ఇవ్వాలి.**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పెద్ద పెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో కేజీఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దిశా నిర్దేశం చేసి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి



నరేందర్ రెడ్డి గారి కరపత్రాన్ని స్థానిక నాయకులతో, పట్టభద్రులతో కలిసి ఆవిష్కరించారు. ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు, రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య, వి ఎన్ ఆర్ టీం కాల్వ శ్రీరాంపూర్ ఇన్చార్జ్ గోపగోని మల్లేష్ గౌడ్, నాయకులు ఎండీ మునీర్, సబ్బని రాజమల్లు, ఎండి సజ్జు, డొంకెన మొగిలి, ఈద సత్యనారాయణ రెడ్డి, పనాస మల్లయ్య, బంగారు రమేష్, పొన్నమనేని దేవేందర్ రావు, బాలే సమ్మయ్య, పోశాల సదానందం, రావి సదానందం, పనాస మల్లయ్య, ఆరెల్లి రమేష్, కొత్తూరు మొండయ్య, మాదాసి సతీష్ , పొట్యాల మొండయ్య,గాజుల మోహన్, జిన్న రామచంద్ర రెడ్డి, నేదురు రమేష్, ఎనగంటి రవి, మేడి అశోక్ గౌడ్,కూస సతీష్, నోముల కిరణ్, రానవేన రామస్వామి,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు నాయకులు,కార్యకర్తలు, పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు


**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూరు గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ తో కలిసి మిట్టపల్లి శ్రీనివాస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ అఖండ భారతావనికి చక్రవర్తి అని, మరాఠా యోధుడు, రాజులందరూ కలిసి ఛత్రపతి బిరుదును అందిస్తూ శివాజీ కి పట్టాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. తన తల్లి మొదటి గురువుగా రామాయణ ,మహా భారత ఇతిహాసాలతో పాటు యుద్ధ కలలో నైపుణ్యం నేర్పించి మహిళకు, హిందూ యువకులకు ,దేవాలయాలకు రక్షణ గా ఉండాలని కోరిందని అన్నారు. ఇలా తల్లి మాటలకు ప్రభావితమై 17 ఎండ్లకే కత్తి పట్టి యుద్ధాన్ని చేసిన ధీరుడు శివాజీ , పరాయి దేశం నుంచి వచ్చిన మొగలులు , ఔరంగ జేబు లాంటి వారు భారత దేశాన్ని ముస్లిం దేశంగా మార్చాలని గుళ్ళు గోపురాలు కూల్చి వేస్తూ, కనిపించిన ప్రతి మహిళలను చెరబడుతు హిందువులను బెదిరిస్తూ ముస్లీం మతంలోకి మారుస్తున్న రోజులలో నేనున్నా అంటూ భవాని మాత అనుగ్రహం తో కత్తిపట్టి మొత్తంగా 127 యుద్ధాలు చేసి పరాయి దేశస్తులను తరిమికొట్టి హిందూ స్వరాజ్యాన్ని పునర్నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్ ఎం వెంకటేష్, కలవేన రవి, కలవేన సదానందం,కల్వల తిరుపతి,కనుమల్ల నారాయణ,కల్వల లచ్చయ్య, గుండు అజయ్, మిట్టపల్లి సమ్మయ్య, మిట్టపల్లి రమేష్, కల్వల ప్రసాద్,కొత్తూరి రమేష్,కోట అంజి, తగరం తిరుపతి, కల్వల రాజేశం, నారాయణ, మల్లారపు దేవేందర్, నిమ్మల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుక లను బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి సీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, గరిడేకిషన్, సల్పాలబాలకృష్ణ ,దాసరికృష్ణ, తోటశ్రీధర్, పూరెల్లదిలీప్, చీర్లంచ తిరుపతి, సముద్రాలశ్రీనివాస్, బేరగణేష్, కరుపాకల శంకర్, చిక్కులశివ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాగినేడు గ్రామం లోని ఉన్న శ్రీ వేములవాడ అనుబంధ దత్తత ఆలయమైన శ్రీ నాగలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆలయంలో పూజ చేయించి గ్రామస్తులు గ్రామ పెద్దలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూదాత భూమయ్య గ్రామస్తులు వివరాలు తెలుపుతూ ఈ నెల 25 నుంచి 26వ తేదీ వరకు శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆలయ నిర్మాణ దాత శ్రీ కోలేటి దామోదర్ గుడి నిర్మించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నిర్మాణం తర్వాత రెండో బ్రహ్మోత్సవం అయినందున ఈసారి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని గ్రామస్తులు తెలిపారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో రక్షణ చర్యలు చేపట్టాలి

**- డిఎంఎస్ (మెకానికల్) సుధీర్ జీ బైసరే**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో రక్షణ చర్యలు చేపట్టాలని మెకానికల్ డిఎంఎస్ సుధీర్ జీ బైసరే అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ను డిఎంఎస్ (మెకానికల్) సుధీర్ జీ బైసరే సందర్శించారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి మొక్కను బహుకరించి శాలువతో సత్కరించారు. ప్రాజెక్ట్ ఆఫీస్ లో ఓసీపీ-1 ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్లాన్ ను పరిశీలించారు. అనంతరం ఆఫ్ లోడింగ్ పనిస్థలాలలోని యంత్రాలను సందర్శించి వాటి పని తీరును పరిశీలించారు. అదే విధంగా ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఎక్స్ ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు మరియు సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ ప్రొడక్షన్ స్థితి గతులను, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, యంత్రాల వినియోగం మరియు వాటి పనితీరు మొదలగు అంశాలపై చర్చించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి మరియు రవాణా లక్ష్యాలను సాధించడానికి తగిన భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వైవిశేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామ్మోహన్, మేనేజర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాస రావు, కాలరీ మేనేజర్ నజీర్ అహ్మద్, సర్వే ఆఫీసర్ నబీ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**సూర్య జూలపల్లి**



మండలంలోని వడ్కాపుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కాట జాన్విత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎలగం మహేందర్ లను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఫిబ్రవరి 15న పెద్దపల్లి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ విభాగం పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిందని తెలిపారు. ఈనెల 20నుంచి 23 వరకు వికారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడంపట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## తహసీల్దార్ ను కలిసిన మండల డీలర్ల సంఘం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలాని కి కొత్త గా బదిలీ పై వచ్చిన తహశీల్దార్ ఎం డి వకీల్ ని ధర్మారం మండల రేషన్ డీలర్ల సంఘం బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ధర్మారం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు దొని కెని తిరుపతి గౌడ్ రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు కళ్లెం హన్మంతరెడ్డి మిట్ట తిరుపతి జమ్ముల రమేష్ కొత్తపల్లి శంకర్ మోహన్ రెడ్డి సూరమల్ల భీమయ్య పుల్లకొల్ల లింగమూర్తి ఇంజపురిబాపు నార రమేష్ కొమ్మ కనుకయ్య ధారవేని ఓదెలు తాల్లపెల్లి రమేష్ పేర్క బాణేష్ మల్లేశం తదితర రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## 178 ఖాళీ క్వార్టర్లు...తీసుకున్నవి 34 క్వార్టర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో 178 ఖాళీ క్వార్టర్లు...34 క్వార్టర్లు తీసుకోవడం జరిగింది. ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 179 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 38 మంది ఉద్యోగులు హాజరై, 34 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఏం.రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, ఎస్టేట్స్ అధికారి శ్యామల, సివిల్ అధికారి ఫణీంద్ర, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విప్ అడ్లూరి

**సూర్య ధర్మారం**




ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బుధవారం నాడు ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారత దేశాన మారట సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీరుడు చత్రపతి శివాజీ అని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో ధర్మారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ రూపులనాయక్ ఫ్యాక్స్ ఛైర్మెన్ నోముల వెంకట్ రెడ్డి వైస్ ఛైర్మెన్ లింగయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి నాయకులు కొండారి హన్మయ్య కొత్త నర్సింలు ప్రదీప్ రెడ్డి ఏదుల్ల అంజయ్య బద్దం అజెపాల్ రెడ్డి బద్దం రవీందర్ రెడ్డి ఆకుల రాజేందర్ మెననేని వెంకటేశ్వర్ రావు పత్తిపాక యూత్ సభ్యులు అన్నేడా మైపాల్ రెడ్డి కోలా శ్రవణ్ సౌద రవి బైరి శేఖర్ రేషవేణి సాగర్ రేషవేణి మహేష్ రేషవేణి వేణు పొలం రాజు అన్నేడా లకపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

## - కాంగ్రెస్ శ్రేణులకు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి పిలుపు

**సూర్య-మానకొండూర్**



పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేవీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో అలసత్వం ప్రదర్శించడం వల్ల నియోజకవర్గంలో మెజార్టీ సాధించుకోలేకపోయామని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం అలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఆయన స్పష్టం చేశారు. మన విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ఎంతోమంతి నిరుపేద విద్యార్థులకు చదువులకు సాయపడుతున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఇందు కోసం పట్టభద్రుల ఇంటింటా ప్రచారం నిర్వహించాలని, ఏ మాత్రం పట్టు సడలకుండా గట్టి ప్రయత్నాలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు కాంగ్రెస్ అభ్యర్థిపైన తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని, అలాంటి వారిని తిప్పికొడుతూ ప్రజలను జాగృతపర్చాలని కవ్వంపల్లి కోరారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రరి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోంఢ్ర సురేశ్, పార్టీ నాయకులు రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, ఇర్ఫాన్, ఎర్రల కవిత, బుర్ర శ్రీధర్ గౌడ్, గొల్లెన కొమురయ్య, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, బూత్, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతులకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించాలి

**- రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుడగ జంగాల కులాలకు రెండు శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని బుడగ జంగల జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య,సిరిపాటి వేణు విజ్ఞప్తి చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి నివేదిక పంపడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణలు గ్రూపు 1లో సంచార జాతులను చేర్చడం అభినందనీయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సభలో ఎస్సీలకు 15 శాతం నుండి 18 శాతానికి రిజర్వేషన్ పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారు. కొత్తగా ప్రభుత్వం నియామకాలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నియమకాలు జరపాలని వారి డిమాండ్ చేశారు. బుడగ జంగాల శ్రేయస్సు కోసం వారి అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ వంటి మహా నగరాలకు వచ్చే బేడ బుడగ జంగాల వారికి నివాసయోగ్యంగా ఉండేలా ప్రభుత్వం 1500 గజాల స్థలంతో పాటు భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తం, ఆంజనేయులు,రాజేష్ ముత్తు ఉపేందర్ వెంకటేష్,శివ రాజు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాయి లింగరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్, మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి అని కోరడం జరిగింది. కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపియగలరని కోరారు.ఈ గెలుపుతో రానున్న స్థానిక సంస్థలలో బీజేపీ పార్టీ విజయం కాయమని నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వం లో అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుంది అన్నారు.ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం నాయకురాలు భోగ శ్రావణి, మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని తిప్పాపురం సుభాష్ నగర్ 7, 8వ వార్డులో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వుట్నూరు నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

**- గోనె ఎల్లప్ప**

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రాజెక్ట్ కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అయితే బిఆర్ఎస్ నాయకులు మేము కట్టామని ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని, బిఆర్ ఎస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చేనేత సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె ఎల్లప్ప అన్నారు.ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేనేత సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనే ఎల్లప్ప,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు.కెసిఆర్,కేటీఆర్లు ఈ ప్రాంతానికి చేసింది ఏం లేదని అన్నారు. జిల్లా ఏర్పడ్డాక కనీస సౌకర్యాలు కల్పించడం ఆయా ప్రభుత్వాల బాధ్యత అని అందులో భాగంగానే సిరిసిల్లకు తగినన్ని వసతులు వచ్చాయని అన్నారు.అన్ని జిల్లాల కంటే ఎక్కువ ఏం తెచ్చారో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ కొత్త పథకాలను అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఇక్కడి పవర్ లూమ్ పరిశ్రమకు 270 కోట్లు బకాయి పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వాటిని తీర్చిందని, ఈ విషయం తెలియని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులన్నీ ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని కేకే మహేందర్ రెడ్డి పై అనవసరపు మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోడం అమర్నాథ్,తిరుపతి రెడ్డి,నలిని కాంత్, కుడిక్యాల రవి,రహీం ఖాన్,బొద్దుల శ్రీనివాస్,పిసక మధు, వేముల రవి, వంగరి దత్తు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారంలో ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన వెలిశాల అంజయ్య కుటుంబాన్ని కొలనూర్ సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప రాములు పరామర్శించి, బాధిత కుటుంబానికి 50 కిలోల రైస్ బ్యాగులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ఎల్లయ్య,గంగుల ప్రశాంత్, తిరుపతి, కొమ్ము శేఖర్, లోలపు మల్లయ్య, ఉరడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్ళుతున్న ప్రాజెక్ట్ ఆఫీసర్‌కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసి బదిలీపై కార్పొరేషన్ కొత్తగూడెం కు వెళ్ళుతున్న సందర్భంగా సుంకర మధుసూదన్‌ను పలువురు ఉద్యోగులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ డా.జక్కుల దామోదర్ రావు, రామగుండం మైన్స్ రెస్క్యూ స్టేషన్ హెడ్ ఓవర్ మన్ జక్కుల కిషన్ రావు, కందునూరి సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికికి సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాకీర్ సిద్ధికినీ 12వ వార్డు రబ్బానీ పుర కాలని వాసులు ఘనంగా సన్మానించారు. కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవడంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయ దారులకు వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బానీ పుర వరకు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మానించినట్లు కాలని వాసుల తెలిపారు. కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ లు లేకపోవడంతో వర్షాలు కురిసి నీళ్లు ఇండ్లలోకి వచ్చేవని వాటితో పాటు పాములు, కప్పాల బెడద ఉండేదని,రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీసీ రోడ్డు, మురుగు కాలువ, కల్వర్టు నిర్మాణం ద్వారా సమస్యలు తొలగిపోతాయని తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సంబధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్,చందు, హన్మంతు, అనిత, అప్సరి, బేగం,హసీనా,సురేష్,సంగీత, శాంత,రాము, లక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**సూర్య జగిత్యాల అర్బన్**



చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ళ బావి వద్ద గల శివాజీ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి దశరథరెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జ్యోతి రెడ్డి, గాదాసు రాజేందర్, దూరిశెట్టి మమత, కడార్ల లావణ్య, మామిడాల కవిత, చేనాది మాధురిమ, గడ్డల లక్ష్మి, కుక్కల శ్రీకాంత్(టిల్లు), జంబుక శివ చత్రపతి శివాజీ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సన్నహాకా సమావేశాన్ని జగిత్యాల జిల్లా ప్రబారి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పాటించాల్సిన నియమాలను విధి విధానాలను గ్రామాల బుత్ అధ్యక్షులకు తెలియజేశారు. బిజెపి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో పని చేయాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య, నాయకులు రమేష్, మహేష్, రవి,స్వామి, భూమేష్, శ్రీనివాస్, గంగాధర్, లింగన్న, మండలంలోని వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విహెచ్పీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల**



విహెచ్పి జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ చౌక్ గీత విద్యాలయం వద్ద గల విగ్రహానికి సీనియర్ నాయకులు రాజు ఇతర నేతలు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్రము శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నము. ఈ రోజు వారి జయంతి సందర్భంగా హిందు బంధువుల అందరికీ హిందూ సామ్రాజ్య దినోత్సవ శుభాకాంక్షలు. శివాజీ గారు దైర్యానికీ, దేశభక్తికి, దైవభక్తికి, దీరత్వానికి మారుపేరైనటువంటి హైందవ సింహం చత్రపతి శివాజీ మహరాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చీటీ శేఖర్ రావు, చిట్ల గంగాధర్, అశోక్ రావు, జిల్లా సహ కార్యదర్శి గజోజు సంతోష్, పట్టణ అధ్యక్షులు జిట్టవెని అరుణ్, పట్టణ సహ కార్యదర్శి నీలగిరి వికాస్ రావు, గుర్రం రాము, రాజు కుమార్, రామ్ మోహన్ రావు, బెజ్జంక్ సంపూర్ణ చారి, పట్టణ కార్యదర్శి అడ్డగట్ల పరందం, పట్టణ అధ్యక్షులు పదం మహేందర్, గడ్డల లక్ష్మి, నాయకులు బిట్టు, బోందుకురి శ్రీనివాస్, కట్ట విజయ్, బ్రమండబెరి నరేష్, నచుపెల్లి రెడ్డి, జిల్లా కోశాధికారి రాములు, సాయి, మహేష్, పవన్, విశ్వనాథ్, కృష్ణ, ప్రణయ్, ప్రణీత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు

**- భవిష్యత్తు అంతా నిరుద్యోగులు పట్టపద్రుల సంక్షేమమే - తెలంగాణలో సువర్ణాక్షరాలతో కుల గణన**

**- పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి (విఎన్ఆర్) గెలుపు సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి విజయమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. కరీంనగర్లోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సువర్ణాక్షరాలతో మేమెంతో మాకు అంత అనే కుల గణన కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆచరణలోకి తెచ్చి ముస్లిం రిజర్వేషన్ కు చట్టబద్ధత తీసుకొచ్చిందన్నారు. 29 రాష్ట్రాల్లో చారిత్రాత్మక ఘనత సాధించింది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



రావడం కోసం గత ఎన్నికల్లో నిరుద్యోగులు యువత విద్యార్థులతో కలిసి 90 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతించి జేజేలు కొట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. 11,000 పైచిలుకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. లీకేజీ ప్యాకేజీల కమిషన్ ను తీసివేసి కొత్త కమిటీ వేయడం జరిగిందన్నారు. త్వరలో గ్రూప్స్ ఫలితాలు వెలువడనున్నాయని, ఇది నిరుద్యోగుల ఉద్యోగుల ప్రజాస్వామ్య ప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణలో సామాజిక స్వేచ్ఛ స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో విశ్వాసము ఉండని వారు ప్రజల్లో ఉండకుండా కనుమరుగవుతారని, ఆ కోవలోనే టీఆర్ఎస్ అధినేత కేసిఆర్ శకం ముగిసింది అన్నారు. తెలంగాణ పోరాట లక్ష్యాన్ని, మరో వీరుల ఆకాంక్షలను ఆయన విస్మరించారన్నారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా తెలంగాణ కన్నతల్లినే మార్చాడన్నారు. నిరుద్యో గులు, మేధావులు, పట్టభద్రులు, ప్రజాస్వామ్య వాదులు కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట శ్రీకృష్ణ, అజీబ్ తదితరులున్నారు.

# శివాజీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

**- ఆరెసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు - గర్రెపల్లెలో స్వీట్లు,అరటి పండ్లు పంపిణీ చేసిన నాయకులు**

**సైదాపూర్ సూర్య**

హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన పోరాట యోధుడు,శక్తి,సంస్కృతి, స్వాతంత్ర్య పోరాటం అనే మూడు విలువలతో, భారతీయతను నిలబెట్టిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని అరె సంక్షేమ సంఘం అధ్యక్షులు దోకిడి తిరుపతి,ప్రధాన కార్యదర్శి మోకిడి తిరుపతిలు పిలుపునిచ్చారు.బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గర్రెపల్లే గ్రామంలో శివాజీ 395వ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ విగ్ర హానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి, అరటి పళ్ళు స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతరానికి శివాజీ ఆదర్శ ప్రాయుడని, శివాజీ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని



ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.అనంతరం రాత్రి శివాజీ విగ్రహం వద్ద మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు దోకిడి తిరుపతి,ప్రధాన కార్యదర్శి మోకిడి తిరుపతి, గౌరవ అధ్యక్షులు కొడగాని కిషన్ రావు, ఉపాధ్యక్షులు మ్యాన శ్రీనివాస్, కోశధికారి గూబీరే వెంకటేష్,మండల అధ్యక్షులు వర్ని సతీష్,ఉపాధ్యక్షులు ఎస్ కే ఐలయ్య,అరే సంక్షేమ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు వర్నెమోహన్ రావు,ఆరే సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కొడాగాని మోహన్ రావు,గర్రెపల్లి శివాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ మోకిడి శ్రీనివాస్,గర్రెపల్లిఅరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మోకిడి రామారావు, మోకిడి దేవరాజు, కొడగాని వీరేశం,మోకిడి చిన్న తిరుపతి,గడ్డి శ్రీనివాస్, అమరగుండ తిరుపతి, మ్యాన బిక్షపతి,వరికెల పెద్ద కుమార్, మ్యాన కనక లక్ష్మి,గూబరే స్వరూప,మ్యాన కనుకయ్య, గడ్డి చిరంజీవి,అంబీరు నర్సింగరావు, దోకిడి నరేష్,మ్యాన నాగేశ్వరరావు,మోకిడి కిషన్‌రావు, కొడిగాని దేవరాజ్,కొడిగాని హరీష్,గడ్డి రవీందర్,అమరగుండ అనిత,దోకిడి రాజేశ్వరరావు, కొడాగాని వెంకట్రావు,కొడా గాని రాజేశ్వరరావు,అమరుగొండ రాజయ్య,వరికేల చిన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి

**,సూర్య కొత్తపల్లి**



చొప్పదండిలి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గంపై శ్రద్ధ లేకనే అభివృద్ధికి నోచుకోవడం లేదని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ధ్వజ మెత్తా రు. రామడుగు మండల కేంద్రంలో విలేకరుల సమా వేశం నిర్వహి ంచినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చొప్పదండి మండలం పై ఎమ్మెల్యే సత్యం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని ఆయన ఆరోపి ంచారు. పట్టణం లోనీ ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ ను మధ్య లోనే గాలికి వదిలేసి రోడ్డు విస్తరణ పనులను కూడా సకాలంలో చేపట్ట కుండా ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు.రోడ్డు విస్తరణ పనులను అస%శీ%పూర్తిగా మధ్యలోనే వదిలేసి చేతులు దులుపుకున్నాడని ఆయన ఆరోపించారు. ప్రతిరోజు పట్టణం గుండా అనేక వాహనాలు ఇరుకైన రోడ్డు మీద రాకపోకలు కొనసాగిస్తూ ఉంటే దుమ్ము ధూళితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే, ఎమ్మెల్యే సత్యం మాత్రం అవేవీ తనకు పట్టనట్లు ప్రజల సమస్యలను గాలికి వదిలేయడం ఏంటని ఆయన మండిపడ్డారు. చొప్పదండి పట్టణం ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ లేక అసంపూర్తి పనులు చేసి పట్టణాన్ని ఒక మురికి కూపంగా ఎమ్మెల్యే సత్యం తయారు చేశాడని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సత్యం స్థానికంగా ప్రభుత్వం కేటాయించిన క్యాంప్ ఆఫీసులో ఉండకుండా హైదరాబాద్ కరీంనగర్లలో తను మాత్రమే విలాసంగా ఉంటూ ప్రజలను మాత్రం సమస్యలలో మునిగి తేలమనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎమ్మెల్యే సత్యం నియోజకవర్గానికి దూరంగా ఉండడం మూలంగా స్థానిక ప్రజల సమస్యలు ఏమిటో ఎమ్మెల్యే గా తనకు సమస్యలు సరిగ్గా అర్థం కావడం లేదని,ఇకనైనా ఎమ్మెల్యే సత్యం మేల్కొని ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సత్యం నియోజకవర్గానికి స్థానికుడు కానందు వలననే చొప్పదం డిపై సవతి తల్లి ప్రేమను చూపెడుతున్నాడని ఆయన పేర్కొన్నారు. ఇకనైనా ప్రజలు మేల్కొని రాబోయే ఎన్నికల్లో స్థానికంగా ఉండి నియోజకవం Á-Z సమస్యల పట్ల అవగాహన ఉన్న స్థానిక నాయకులకే పట్టం కట్టాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూమన్న శ్రీనివాస్, రూపేష్, జగదీష్ పాల్గొన్నారు

# బీసీ రుణాలు మంజూరు చేయాలి

**సూర్య కొత్తపల్లి.**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కొత్త పెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను వ్యాపార రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలి అంటే సబ్సిడీ రుణాలతో సాధ్య మవుతుందని గతంలో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే ఆలోచించి నిధులు విడుదల చేసి బీసీలకు సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ వేడుకలు

**సూర్య, చొప్పదండి**



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ చొప్పదండి మండల అధ్యక్షులు పడ కంటి క్రిష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణ కోసం17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప యోధుడని,మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడని కొనియాడా రు.27 ఏళ్ళపాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రుభ యంకరుడిగా, హైందవజాతి రక్షనే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు చేపూరి సత్యనారాయణ, కటుకం మహేష్, యెన్నం మునిందర్, చెట్టిపెల్లి కిషన్, మంచికట్ల మల్లేష్ బత్తిని ప్రశాంత్, చిల్ల శ్రావణ్, ఓరుగంటి విష్ణువర్ధన్, గుండేటి శివశంకర్, తాడూరి రామ కృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, అనుమాండ్ల కోటేష్, గంగు సంపత్, అడెపు సురేష్, దుంపేటి కొండయ్య, జాగిరి రాజేందర్, ఎలిగేటి సుమన్ తదితరులు ఉన్నారు.

## జాతీయ యోగాలో తెలంగాణ ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయస్థాయి సీనియర్స్ యోగా పోటీలో తెలంగాణకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఐదవ స్థానం కైవసం చేసుకున్నారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన జే ఆమని 25-30 సంవత్సరముల కేటగిరి లో 5వ స్థానం సాధించగా రంగారెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన నాయుడు 30 నుండి 35 సంవత్సరముల కేటగిరిలో 5వ స్థానం సాధించాడు. కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఈనెలలో జరిగిన 49వ జాతీయస్థాయి యోగాసన స్పోర్ట్స్ పోటీలలో వీరిద్దరూ అత్యంత ప్రతిభ కనబరిచి 5వ స్థానం సాధించిన సందర్భంగా వారిని యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు జాల మనోహర్ కుమార్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ కోచులు వి కిష్టయ్య గుంటి రామకృష్ణ పి మల్లేశ్వరి సిహెచ్ ప్రశాంత్ ఏ ఆనంద కిషోర్ టీం కోచులు కోటేశ్వరరావు హసీనా బేగం వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కమలాకర్, బాలరాజు, ఎంఎ మథిన్, విజయ్ కుమార్ టి మనోజ్ కుమార్ సిహెచ్ గంగాధర్, ఉప్పాల శ్రీనివాస్ సిహెచ్ రవీందర్, ఏ మంజుల లు అభినందించారు.

## సాహిత్యంలో అంజనీ దేవికి రాష్ట్రస్థాయి అవార్డు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ దివిటి అంజనీ దేవి ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాహిత్య రంగంలో రాష్ట్రస్థాయి పురస్కారాలు - 2025 కు ఎంపికైంది. ప్రతి ఏడాది ఆస్తిత్వం, స్వచ్ఛంద సేవా సంస్థ, భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పురస్కారాలను అందజేస్తుంది. సమ్మక్క - సారలమ్మ జాతర సాహిత్య సాంస్కృతిక అంశాలపై ఆమె చేసిన పరిశోధనకు ఎంపికైంది. కాగా ఈనెల 21న రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టర్ కె. రాణి, రంజిత, మాధురి, తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ లు ఆమెకు అవార్డు అందజేయనున్నారు. అంజనీ దేవి రాష్ట్రస్థాయి పురస్కారం పొందడం పట్ల పలువురు సాహిత్యాభిలాషులు , విద్యాభిమానులు హర్ష%శీ% వ్యక్తం చేశారు.

## ఎల్లమ్మ దేవత ప్రతిష్ట మహోత్సవానికి ప్రశాంత్ కు ఆహ్వానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో వచ్చే నెల రెండవ తేదీన నిర్వహించబోయే కోరుకంటి రేణుక ఎల్లమ్మ దేవత ప్రతిష్టాపన మహోత్సవానికి రావాలని కాంగ్రె స్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ను బుధవారం కలిసి ఆహ్వాన పత్రికను కోర్కల్ గౌడ సంఘం వారు అందజేశారు. ఈ సందర్భంగా ఈ దైవ కార్యానికి ప్రశాంత్ పటేల్ రూ. 10 వేలు అందజే యడం పట్ల సంఘం వారు సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే నెల 3, 4 తేదీల్లో పోచమ్మ బోనాలు, ఎల్లమ్మ బోనాలు నిర్వహించనున్నట్టు నిర్వాహ కులు వెల్లడించారు.

# రామగిరి మండలం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుడిగాలి పర్యటన

**-ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి -కేజీబీవీ లో విద్యార్థినులకు సరిపడా హిటర్ పంప్స్ అందుబాటులో ఉంచాలి**

**-10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం కృషి -పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించాలి**

**-అభా రిజిస్ట్రేషన్ లను కట్టుదిట్టంగా నమోదు చేయాలి -100 శాతం ఎన్.సి.డి స్క్రినింగ్ పూర్తి చేయాలి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్, అప్పర్, ప్రైమరీ పాఠశాల, నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,అంగన్వాడీ కేంద్రం, రామయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం , బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, లను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన మేర వాటర్ హీటర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం మూడు వైపుల కాంపౌండ్ వాల్ ఏర్పాటు, డ్యూయల్ డెస్క్ లకు ప్రతిపాదనలు



అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమమైన బోధన పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్.సి.డి. సర్వే చేసిన ప్రతి ఒక్కరికి అబా నెంబర్ జెనరేట్ చేయాలని అన్నారు. మాతా శిశు సంక్షేమం లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిపేలా తల్లులను ప్రోత్సహించాలని, పిల్లలకు టీకాలు సరిగా అందులో ఉండేలా చూడాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు సక్రమంగా జరపాలని, అనేమియా నిర్మూలనకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అనేమీయాతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. రామగిరి మండలం మేడిపల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన ప్రాథమిక భూసేకరణ నోటిఫికేషన్ సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే చేసి రికార్డ్ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి పెండింగ్ ట్రెంచ్ కటింగ్ పూర్తి చేయాలని, ఎవరికైనా పేమెంట్స్ పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ కాసబోయిన సురేష్, తహసిల్దార్ పి.సుమన్, ఎంపీడీవో బద్రి శైలజా రాణి, ఎంఈఓ ఎనగందుల కొమురయ్య, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, డాక్టర్ రవి సింగ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈల్లటం ప్రదీప్, సి.హెచ్.ఓ భరత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పటిష్ట నిఘా

**- ఉదయం 8 నుండి సాయంత్రం 5 వరకు మాత్రమే రవాణా - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ఇసుక అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో బుధవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా శాఖల సమ్వయంతో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ బృందాలు చెక్ పోస్టులు వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ట్రాక్టర్, లారీ




అయినా చెక్ చేయాలని అనుమతి లేని వాహనాలను ఎమ్మార్వో పర్మిషన్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక రీచుల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని ఇల్లీగల్ ఇసుకను జరగకుండా ఏర్పాటుచేసిన టీం బృందాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘ ఉంచాలని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు.ఎక్కువగా అర్ధ రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జరిగే మండలాల్లో కథలాపూర్, నాగులపేట్, మల్లాపూర్ వంటి ఏరియాలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అన్ని శాఖల సమ్వయంతో అక్రమ ఇసుక రవాణా జరిగే వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.గోదావరి నది తీరాన ఉన్న ఇబ్రహీంపట్నం ధర్మపురి వంటి ఏరియాలో గోదావరి నుండి ఇసుక తీసుకువడానికి అనుమతి లేదని, ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత , ఎస్పీ అశోక్ కుమార్, కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్..

**- 11 లక్షల సొత్తు రికవరీ - వివరాలు వెల్లడించిన సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి డివిజన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అదుపులోకి తీసుకున్నట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి లో నిర్వహించిన విలేకరుల లో సీఐ మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ పుండలిక్ అలియాస్ విజయ్ అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా మహబూబ్ నగర్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో తాళం వేసిన ఇళ్లను గుర్తించి ఇంట్లోనే బీరువాలు పగలగొట్టి బంగారు వెండి ఆభరణాలు దొంగిలించేవాడని దాదాపు 40 దొంగతనాల కేసులు ఉండగా 28 కేసులు కోర్టులో పెండింగ్లో ఉండగా 12 కేసుల్లో కోర్టు జైలు శిక్ష విధించింది. గత సంవత్సరం డిసెంబర్ లో బైయిల్ పై వచ్చి మళ్లీ దొంగతనం చేయాలని నిర్ణయించుకుని 2025 జనవరి నెలలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం లోని ముత్యం పేట్, సిర్పూర్, మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో పలు చోరీకి పాల్పడ్డాడు. మంగళవారం సాయంత్రం ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ సమీపంలో వాహన తనిఖీలలో నిందితుని అదుపులోకి తీసుకుని. విచారించగా 103 గ్రాముల బంగారు, 125 గ్రాముల వెండి, ద్విచక్ర వాహనం స్వాధీనం పరుచుకున్నమని వాటి విలువ సుమారు 11 లక్షల రూపాయల వరకు ఉంటుందని నిందితుని పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించానున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ అంతర్ జిల్లా దొంగను చాకచక్యంగా పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డిని, మల్లాపూర్ ఎస్సై కే రాజు, పోలీస్ సిబ్బందిని, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఎస్పి అడ్లూరి రాములు అభినందించారు.



# పాఠశాలను సందర్శించిన ఎంఇవో, ఐసిడిఎస్ సూపర్వైజర్

**- త్రాగు నీటి సౌకర్యం కల్పించిన బండారి వెంకటేష్**

**సూర్య మల్లాపూర్**



బ్లీచింగ్ నీళ్లతో మద్యాహ్న భోజనం' అనే శీర్షికన విద్యార్థుల త్రాగునీటి ఇబ్బందిని నేటి దినపత్రిక సూర్య లో బుధవారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ లు మండలంలోని రేగుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. సూపర్వైజర్ శంకరమ్మ మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో పాటు భోజనం చేసారు. విద్యాధికారి ఈ విషయమై విద్యార్థులను విచారించారు. పరిశీలన అనంతరం తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. కాగా బిజెపి ఐటి సెల్ కోరుట్ల నియోజకవర్గం కన్వీనర్ రేగుంట గ్రామానికి చెందిన బండారి వెంకటేష్ యాదవ్ పాఠశాల అకాడెమిక్ సంవత్సరం పూర్తయ్యే వరకు విద్యార్థులకు నిటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. దింతో విద్యార్థుల కృతజ్ఞతలతో పాటు గ్రామస్తులు అతన్ని అభినందించారు

# భార్య పిల్లల మృతికి కారణమైన భర్త అరెస్ట్

**సూర్య పెగడపల్లి**

కుటుంబ కలహాలతో భార్యను వేధించి, భార్య ఇద్దరు పిల్లలకు మృతికి కారణమైన భర్తను అరెస్టు చేసినట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల తిరుపతి వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తన భార్య హారికను వేధింపులకు గురి చేసేవాడని అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక గత ఆరు రోజుల క్రితం హారిక ఇద్దరు పిల్లలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. కేసులో ముద్దాయిగా ఉన్న కంబాల తిరుపతిని బుధవారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వినయ్ ,శ్రీనివాస్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఛత్రపతి శివాజీ ఆదర్శప్రాయుడు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆరేపల్లి గ్రామంలో, రూరల్ మండలం జయవరం, వేములవాడ పట్టణ పరిధిలోని అయ్యోరు పల్లిలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఆనాడు జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధులు చత్రపతి అన్నారు. ఛత్రపతి శివాజీ చిన్న నాటి నుంచి మొదటి గురువు అయిన తల్లి ద్వారా దేశభక్తి, ధైర్యసహాసాలు ప్రజలపై భక్తిభావం పెంపొందించుకున్నాడన్నారు. అంతేకాకుండా విలు విద్యలు,యుద్ధ నైపుణ్యాలు, ఆధ్యాత్మిక చింతన,రాజనీతి. సామాజిక సమానత్వంలో శివాజీకి ఎవరూ సాటిరారన్నారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని గుండ్లపెల్లి గ్రామానికి చెందిన పల్లికొండ నారాయణ42అనే యువకుడు వృత్తి రీత్యా చేపలుపడుతూ జీవనం కొనసాగిస్తుంటాడు.గత రెండు వారాల క్రితం పోరుమల్ల గ్రామ శివారులో గల పాములపర్తి కుంటలో చేపలుపట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ కాలుజారి బండ రాయి పై పడగా తలకు బలమైన గాయం కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి,ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించినా పలితం లేకపోవటంతో బుదవారం రోజు మృత్యువాత పడ్డాడు.మృతుని భార్య పల్లికొండ సత్యవతి పిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**సూర్య గన్నేరువరం**

మరువలేని వీరుడు, సమాజహితం, ధర్మం కోసం పనిచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని నాయకులు అన్నారు. గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంపల్లి గ్రామంలో బుధవారం ఆరె కులస్తుల ఆద్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ



శివాజీ గొప్పవీరుడని చత్రపతి శివాజీ ఆ రోజుల్లో వాడిన ఖడ్గం 150 కిలోలు ఉండేదని, ఆయన చేతిలో ఉన్న ఖడ్గం అంతా బరువుగా ఉంటే యువత ఎలాంటి బలవంతులు గా ఉండాలో పలువురు నాయకులు సూచించారు. యువకులు సెల్ ఫోన్ లకు అంకితం కాకుండా శరీర దృఢత్వం కూడా పెంచుకోవాలని, యువకులకు వారి తల్లిదండ్రులు శివాజీ తల్లి ఎంత ధైర్యంతో సాహసం నేర్పించిందో అదేవిధంగా మనం కూడా మన పిల్లలకు అలాంటి దర్య సహాసాలు నూరి పోయాలని నాయకులు సూచించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో ఆరె కులస్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**



భారతీయ జనతా పార్టీ మూటపెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది,ఇట్టి కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చరిత్ర గతిని మార్చి హైందవి స్వరాజ్య లక్ష్యం దిశగా తన పోరాటం కొనసాగించాడని, ధర్మ రక్షణ కోసం తను చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం అని కొనియాడాడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్,నాయకులు గొనె నరేష్,ఆర్గుల రాజేందర్,బూడిమే మనోజ్,మసీద్ రాజేష్,పళ్ళికొండ మనోహర్,బూడిమే నాగరాజు, కొత్తపెల్లి అజయ్ చారీ,ప్రవీణ్, అభిషేక్,ఉదయ్, వినయ్,సిద్దు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పురానిపేట ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనం తరం సుంకు పూజా కార్యక్రమం ప్రభల ఊరేగింపు వైభవంగా జరిగింది. శివ కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాజుల రాజేందర్, ఆలయ కమి టీ చైర్మన్ నలమస్ గంగాధర్, కమిటీ మెంబర్లు చెట్ల జానకి రవి, బట్టు సుజాత చంద్రశేఖర్, సిరిపురం నవీన్, భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోబుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీ సీతాం రామచంద్రస్వామి దేవాలయం నుండి సీతారాం బజార్ మీదుగా తెలంగాణ స్తూపం వరకు శోభయాత్ర నిర్వహించారు. నేటి తరానికి శివాజీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్ హిందూ ఐక్యవేదిక సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏంఎల్సి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకి మద్దతుగా ప్రచారం

**సూర్య కొడిమ్యాల**



యువ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో %వీ% కొడిమ్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఏంఎల్సి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకి మద్దతుగా ప్రచారం నిర్వహించి బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 3లో మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేయాలని కోరడం జరిగింది. యువ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుడికందుల మహేష్,న్యాయవాది సురేష్,న్యాయవాది శశి వరుణ్ తదితరులు పాల్గొన్నవారు

## జిల్లా కలెక్టర్ పై అసత్య ప్రచారాలు చేసే వారి పై కేసులు నమోదు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వ్యక్తిత్వాన్నికి మచ్చ తెచ్చేలా అసత్య ప్రచారాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పై వివిధ కేసులు ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, తన పై ఎటువంటి కేసులు లేవని, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలు పోస్ట్ చేస్తున్న వారి పై, అసత్యాలను ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని , ఇప్పటికే కొంత మంది పై కేసులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆదారంగా మీడియా సామాజిక మాధ్యమాలలో వార్తలను ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో ముదిరాజ్ కులసంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కార్యదర్శి నందు గౌడ్,వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు,మార్కెట్ డైరెక్టర్ అజీమ్ పాషా,నాలుక సత్యం పలువురు కాంగ్రెస్, ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు.

## మాజీ జెడ్పీటిసీ రాజ మల్లయ్య ఆత్మహత్య

**సూర్య, వీణవంక:**



వీణవంక మండల మాజీ జెడ్పీటీసీ ఆనందం రాజ మల్లయ్య(70) బుధవారం తన స్వగృహంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు టిడిపి స్వర్గీయ మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి కి వీణవంక మండల కేంద్రంలో మొదటి ప్రధాన అనుచరునిగా కొనసాగుతూ 1995 వీణవంక మండల జెడ్పీటీసీ గా గెలుపొందారు. అనంతరం 2001 సంవత్సరంలో మండల చేనేత సహకార సంఘం ఆధ్యక్షునిగా పనిచేశాడు. మండల కేంద్రంలోనే ఉపాధి కోసం చిట్టీ లు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో అదే మండల కేంద్రంలోని ఓ వ్యక్తి మధ్యవర్తిగా అప్పులు ఒప్పుకోవడంతో అతను ఊరి నుండి వెళ్లి పోవడంతో అట్టి అప్పులను 2 చిట్టీ ల ద్వారా తీర్చడముతో పాటు స్వంతం భూమి అమ్మిన కట్టలేని అప్పులు తీర్చలేక పోవడంతో మనస్థాపానికి గురై నేను ఇంటిలో లేని సమయంలో ఉరేసుకున్నాడని భార్య లక్ష్మి రోదిస్తూ తెలిపింది. మృతునికి కుమారుడు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కూతురు వివాహం జరిగి సుమారు ఇరువది సంవత్సారాలు నిండినట్లు బంధువులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై తోట తిరుపతి పోలీసులతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో యూనియన్ జిల్లా ఈసీ మెంబర్ సిరిసిల్ల అనిల్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బత్తుల రాకేష్ మరియు సభ్యులతో కలసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ - ఐజేయూ 2025 సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు, సీనియర్ రిపోర్టర్లు నల్ల వెంకటేష్,కోరేపు అనిల్,లంక స్వామి,బొమ్మిడి విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, డీసీసీ కార్యాలయ ఇన్చార్జి గోపు మల్లారెడ్డి, బెజ్జంకి మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జరిగింది. యుఐడిఏఐ హైదరాబాద్ డిప్యూటీ డ్కెరెక్టర్ చ్కెతన్యరెడ్డి వర్చువల్‌గా సమావేశం పాల్గొన్నారు. కరీంనగర్‌కు జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు. 5 నుండి 15 సంవత్సరాల లోపు వారికి సంబంధించి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసీల్దార్ల లాగిన్‌లో ఉన్న పెండిరగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల విద్య చదువుతున్న వారి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌లో వచ్చే సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ డ్కెరెక్టర్‌ను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిఈఓ జనార్ధన్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, ఈ జిల్లా మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బైండావర్ నియమాలను అతిక్రమించినందుకు లక్ష రూపాయల జరిమానా

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం కిలవనపర్తికి గ్రామానికి చెందిన క్యాతం నరేష్ నాటుసారా అమ్ముతు గత సంవత్సరం పెద్దపెల్లి ప్రోబషన్ ఎక్సయిస్ పోలీసులకు పట్టుబడగా అతనిని ధర్మారం మండల ఎక్సకుటివ్ మేజిస్టేట్ ముందు బైండొవర్ చేయగ మళ్ళీ నాటుసార అమ్మకూడదని ఓక లక్షా రూపాయల పూచికాతూ పై వదిలి పెట్టినారు కానీ అతను మళ్ళీ తేదీ 11.02.2025 రోజున నాటుసారా విక్రహిస్తూ పట్టుబడినాడు. ఈ విదంగా బైండొవర్ నియమాలను అతిక్రమించినందుకు ఒక లక్ష రూపాయల జరిమానా విధించినట్లు ఎక్సయిస్ సీఐ నరేందర్, ఎస్ఐ సరిత,.ఎస్ఐ జీవన్ రెడ్డి తెలిపారు.

## చీరకు నిప్పంటుకొని వృద్ధురాలు మృతి

**సూర్య, వీణవంక**



ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల వీరమ్మ (91)ఈనెల 12న ఉదయం చలిమంట కాగుతుండగా చీరకు ప్రమాదవశాస్తు మంటలు అంటుకున్నాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రి కి తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# ఏడాదిలో 56వేల ఉద్యోగాలు భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

## - ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య వెల్గటూర్ 01**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వివిధ శాఖల్లో 56వేల పోస్టులు భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ గెలుపు కోసం బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలోని వి ఎస్ అర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల



సన్నాహక సమావేశం లో విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. అంతకుముందు 10సంవత్సరాల కాలంలో బిఅర్ఎస్, బీజేపీలు ఒక జాబ్ నోటిఫికేషన్ వేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరాల కాలంలో జాబ్ క్యాలండర్ విడుదల చేశామని చెప్పారు. ఈ ఎలక్షన్ నరేందర్ రెడ్డి ఎన్నిక కాదు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక అన్ని దీనిని ఒక చాలెంజ్ గా తీసుకోని నియోజకవర్గం లోని 11వేల మంది పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, నీలాం శ్రీనివాస్,శ్రీకాంత్ రావు, సందీప్ రెడ్డి,పూదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంతో పాటు ఏన్గల్, మల్యాల, గుడి పేట, కిష్టంపేట, గ్రామంలో అరే క్షత్రియ సంక్షేమ సంఘం, అలాగే బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగాచత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు, చత్రపతి శివాజీ విగ్రహం వద్దకు భారీ ఎత్తున ర్యాలీ తో వచ్చి అరే క్షత్రియ సంఘం వారు చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కుల సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు మొకిలే విజేందర్,మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, ఫోన్చెట్టి రాకేష్, సిర్రం తిరుపతి హనుమయ్యా చారి, మల్లేశం, నరేష్,సతీష్, మహేందర్ అరే కుల సంఘ నాయకులు తిరుపతి, సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్‌లి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మూడపల్లి లో గ్రామంలో శ్రీ పద్మావతీ గోదా దేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో,సనుగుల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారినీ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా  వారు మాట్లాడుతూ మూడపల్లి గ్రామంలో గ్రామస్థులు అందరూ కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. భారతదేశంలోనే ఆధ్యాత్మికతకు చింతనగా నిలుస్తుంది అన్నారు..పది రోజుల క్రితం ఒమన్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్ననని తెలిపారు.. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం రామచంద్ర%శీ%, పులి నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే తీర్చాలి..

### - మండల పంచాయతీ అధికారికి వినతిపత్రం..

**సూర్య బోయినపల్లి ..**



రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం బోయినపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై  మండల అభివృద్ధి అధికారి జయ శిల ,పంచాయతీ అధికారి శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతిల నిర్వహణ కొరకు నిధులను విడుదల చేయాలనీ  తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతిలలో రోజువారి నిర్వహణ అయిన పారిశుద్ధ్య నిర్వహణకు కావలసిని  దోమల మందులు  పారిశుద్ధ్య సామగ్రిని, ట్రాక్టర్ డిజిలకు నిధులు అందక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే పంచాయతీ కార్యదర్శుల సమస్యలు తీర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. మండల కార్యదర్శి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసమాజ్ అభ్యర్థినే ఎమ్మెల్సీగా గెలిపించండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న విద్యావంతురాలు దళిత ముద్దుబిడ్డ మంద జ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ధర్మ సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు కేసుగాని పరమేశ్వరి పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుడా ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలలో ధర్మ సమాజ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత ముద్దుబిడ్డ మాల మాదిగల ఆదర్శ కుటుంబం అయిన ఆడబిడ్డ మంద జ్యోతినీ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వేల సంవత్సరాల నుండి తెలంగాణ సామాజిక సాంస్కృతిక రాజకీయ ఆర్థిక వ్యవస్థలలో ఆధిపత్యం,రాజ్యాంగం సంపద భూములు, పరిశ్రమలు,విద్యా వ్యాపారం అన్నీ అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలా మారాయని అన్నారు. ఒక నిరుపేద దళిత మహిళను చట్టసభల్లో కి పంపిస్తే అట్టడుగున ఉన్న వర్గాలకు న్యాయం జరుగుతుందని అందుకే మంద జ్యోతిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ ఎడపల్లి బాబు,కురుమ సురేష్,వేముల వెంకట్,కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని 27వ వార్డు, ఆరెవాడ, అహల్య నగర్ లో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ వీర గాధలను, ఆయన దేశభక్తిని పలువురు వక్తలు స్మరించుకున్నారు. హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన వ్యక్తులలో శివాజీ ముందుంటారని, మహిళలకు అత్యంత గౌరవం ఆయన ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శివాజీ యూత్ సభ్యులు, ఆరె కుల  సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోకిలి శ్రీనివాస్, భూసారపు శంకర్, ఉపాధ్యక్షుడు అంగరిక శంకర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మొకిలి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి  సురేందర్, కోశాధికారి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు  నరేష్, మొకిలి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నర్సరీ కార్మికుల పోరాటం కనీస వేతనం అమలుకు సర్క్యూలర్ జారీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో  నర్సరీ కార్మికులు సుదీర్ఘంగా చేస్తున్న పోరాట ఫలితంగా కనీస వేతనం అమలుకు సర్క్యూలర్ జారీ అయింది. సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఆదేశాలతో డైరెక్టరేట్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు సర్క్యూలర్ జారీ చేశారు. సింగరేణి లో 11 ఏరియాల్లో ఉన్న నర్సరీలలో 240 కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరికి 01.03.2025 నుంచి కాంట్రాక్టు కార్మికులకు లకు ఇస్తున్న విధంగా కనీస వేతనాలు, వైద్య సౌకర్యం, సిఎంపిఎఫ్, బోనస్, ఇతర సౌకర్యాలు అందచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుక సందర్భంగా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో బుధవారం  నాయకులు చత్రపతి శివాజీ యువసేన సభ్యులు గ్రామంలో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు రంజిత్ నాయకులు రౌతు రవి వర్మ కొక్కెర మల్లేష్ యాదవ్ కల్లెపు లక్ష్మారెడ్డి మారుతి కొండల్ రెడ్డి విష్ణు రవీందర్ శివాజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**సూర్య కోనరావుపేట**



మరాఠా సామ్రాజ్య వీరుడు చత్రపతి శివాజీ  జయంతి సందర్భంగా కోనరావుపేట మండలం లోని మామిడిపల్లి, మల్కపేట,నాగారం, సుద్దాల గ్రామాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శివాజీకి విగ్రహానికి పూలదండలువేసి, పూలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ చేసిన యుద్దాల గురించి స్మరిస్తూ భావితరాలకు శివాజీ మహారాజ్ చరిత్రను తెలియజేసే ఆవశ్యత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో  ఆయా గ్రామాల యువత ,నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాల పరిశీలన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న నిజామాబాద్ వ్యవసాయ కమిటీ సంబంధించిన భూములను మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో  బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  కోనరావుపేట మండల కేంద్రంతో పాటు,నాగారం, వెంకట్రావుపేట, వట్టిమల్ల లో మార్కెట్ కు సంబంధించిన భూములను డైరెక్టర్ లతో పరిశీలించామని తెలిపారు. భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ను కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్లు అప్పాల నాగభూషణం,మల్లారెడ్డీ,ప్రభాకర్ రెడ్డి,మందాల లింబయ్య, నాయకులు భాస్కర్ రావు,నాగరాజు, రాస రవీందర్ రెడ్డి,పల్లె రవీందర్ రెడ్డి,గొట్టే శంకర్,సూర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 21 అడుగుల భారీ శివుని విగ్రహం తయారీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని శిల్పులు 21 అడుగుల భారీ శివుని విగ్రహం తయారు చేయగా, దానిని చూసిన ప్రజలు భక్తులు అబ్బురపడ్డారు. పట్టణ శివారులోని విగ్రహాల తయారీ కేంద్రంలో నిర్వాహకులు 21 అడుగుల భారీ శివుని విగ్రహాన్ని తయారు చేసి బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం సాలెవాడలో ప్రతిష్టించడానికి సిద్ధం చేశారు. ఈ విగ్రహం తయారీ కోసం 15 మంది శిల్పులు సంవత్సరం పాటు శ్రమించి ఒక భారీ శివుని విగ్రహాన్ని తయారు చేసినట్టు నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. ఈ భారీ విగ్రహాన్ని లారీపైకి తరలించేందుకు 5 క్రేన్లు వినియోగించారు. సుమారు విగ్రహం 35 టన్నుల బరువున్న ఈ విగ్రహానికి 21లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసినట్టు వినియోగదారులు తెలిపారు. ఈ విగ్రహాన్ని శివరాత్రి పర్వదినాన ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు. అంత భారీ విగ్రహాన్ని తయారు చేసిన హుజురాబాద్ శిల్పులను పలువురు అభినందించారు. భారీ విగ్రహాన్ని చూసేందుకు భక్తులు ఉత్సాహం కనబరిచారు.

## శివాజీ జయంతి సందర్భంగా మహా అన్నదానం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



చత్రపతి శివాజీ 395 వ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ నగర్ అంబా భవాని దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎస్ఎస్ గ్రామ వికాస్ ప్రముఖ శ్రీ జిన్నా సత్యనారాయణ ప్రసంగిస్తూ హిందూ సామ్రాజ్య ఏర్పాటుకు చత్రపతి శివాజీ చేసిన కృషిని వివరించారు అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ అంబా భవాని ఆలయ అధ్యక్షులు చిలక నారాయణ, శివాజీ విగ్రహ దాత ఆడెపు చక్రపాణి, నెహ్రూ నగర్ శివాజీ సేన సభ్యులు యెల్ది చక్రపాణి, ద్యావనపల్లి పండరి,మొర్గు శ్రీనివాస్, గుండ్లపల్లి గౌతమ్, ఇంజపూరి మురళి,ఆడెపు వేణు,చిలగాని శ్రీనివాస్,జక్కని సత్యనారాయణ పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో అలసత్వం వద్దు...

**- బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి..**

**- గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య గంభీరావుపేట**

కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని , పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు. బుధవారం రోజున గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 దయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్



స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పి వెంట ఎల్లారెడ్డిపేట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐఎల్.శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## సర్వీస్ ఇంజనీర్ కి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నందు కమిన్స్ సర్వీస్ ఇంజనీర్ సంజీవ్ అనారోగ్యానికి గురైనందున వారికి వర్క్ షాప్ ఉద్యోగులందరూ కలిసి రూ.52,000/- ఆర్థిక సహాయం అందజేశారు. బేస్ వర్క్ షాప్ ఆల్ ఇంజనీర్స్ రూ.10వేలు, డంపర్ సెక్షన్ రూ.18,400/-, ట్రాన్స్మిషన్ సెక్షన్ రూ.2500/-, డోజర్ సెక్షన్ రూ.5700/-, టైర్ సెక్షన్ రూ.5300/-, మెయింటెనెన్స్ సెక్షన్ రూ.5000/-, ఆటో ఎలక్ట్రికల్ సెక్షన్ రూ. 3100/-, బేస్ వర్క్ షాప్ కార్యాలయ సిబ్బంది రూ.2000/- మొత్తం కలుపుకొని రూ.52,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి జివి.సత్యనారాయణ, కమిన్స్ సర్వీస్ ఇంజనీర్ కొండల్, నాయకులు జక్కుల దామోదర్ రావు, పూర్ణాకర్, బచ్చ ప్రవీణ్ కుమార్, పంజాల వెంకటేశ్వర్లు, హనుమట్ల శ్రీనివాస్, కాంతాల కిషన్ రెడ్డి, నల్లాల శ్రీనివాస్, డికెఎల్ చారి, నక్క రమేష్, ఎనగందుల సదానందం, అధికారులు ఎంఏ అజీజ్, ఐ.శ్రీనివాస్, రఘు కుమార్, మురళీధర్, వెంకన్న, మల్లేశం, కుమార్, బి.రవిందర్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు అన్ని విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు బేస్ వర్క్ షాప్ తరపున తెలియచేశారు.

## భావి భారత నిర్మాతలు ఉపాధ్యాయులు

**- మాజీ సర్పంచ్ గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి**

**సూర్య ధర్మారం**



యుపిఎస్ కమ్మర్ ఖాన్ పేట పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై కరీంనగర్ జిల్లాకు వెళ్లిన బి. శ్రీలత టీచర్ ని పాఠశాల హెచ్ఎం కరుణాకర్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కిరణ్ రెడ్డి, జలపతి, శ్రీనివాస్,సుజాత లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మట్టి ముద్దలాంటి పిల్లలను మహానుభావులుగా తీర్చిదిద్దే మహెూన్నతమైన శ్రేష్టమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తన్నారు.శ్రీలత టీచర్ విద్యార్థులకు టీచింగ్ తో పాటు పేరెంటింగ్ చేయడం అభినందనీయమన్నారు. చిన్నపిల్లలను తల్లిలా చేరదీసి,ప్రేమతో పాటాలు నేర్పి,ఓర్పుతో అల్లరిని భరించడం మహిళ ఉపాధ్యాయులకె సాధ్యమన్నారు.శ్రీలత టీచర్ మాట్లాడుతూ వేణుగోపాల్ రెడ్డి తన సొంత డబ్బుతో విద్యార్థులను ఎక్స్కర్షన్ కు తీసుకెళ్లడం,రిపబ్లిక్ డే న ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు కొనివ్వడం హర్షదాయకమన్నారు.మాజీ సర్పంచ్,మాజీ ఉప సర్పంచ్,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తనకు అందించిన సహకారం మరువలేనిదన్నారు.పాఠశాలలో పనిచేయడం సంతృప్తినిచ్చిందన్నారు.

**నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన..**

## మోడల్ స్కూల్ విద్యార్థులు.. ప్రిన్సిపాల్ రఘునాథ్..

**సూర్య బోయినపల్లి ..**



మోడల్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న హాసిని మరియు మేఘన లకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పరీక్ష లో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12000 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను మొత్తంగా 48000 రూపాయలు స్కాలర్షిప్ రూపంలో వస్తాయని తెలియచేసారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయురాలైన ఇరప నాగలక్ష్మి, క్లాస్ టీచర్ కాసు శ్రీనివాస్ ల ను ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, అధ్యాపక,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో గల 100 సీట్లకు మరియు 7,8,9 10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. కావున ఆసక్తి గల వారు http://telanganams.cgg.gov.in వెబ్సైటు ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు.

## కేటీఆర్ పేరంటే అంత భయమెందుకు?

**- బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్**

**- అభిమానాన్ని సైతం ఓర్వలేని స్థితిలో అధికారులు ఉండడం సిగ్గుచేటు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్లలో కేటీఆర్ పేరు వింటే అధికారులకు అంత భయం ఎందుకని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ ప్రశ్నించారు. సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ వద్ద కేటీఆర్ అభిమాని టీ స్టాల్ ను మూసివేయాలని మునిసిపల్ అధికారులు ఆదేశించిన నేపథ్యంలో టీ స్టాల్ యజమానికి మద్దతుగా బొల్లి రామ్మోహన్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు బతుకమ్మ ఘాటుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ కేటీఆర్ పై అభిమానంతో టీ స్టాల్ యజమాని బత్తుల శ్రీనివాస్ తన టీ స్టాల్ కు కేటీఆర్ టీ స్టాల్ అనే పేరు పెట్టుకున్నాడన్నారు.కేవలం కేటీఆర్ పేరుతో టీ స్టాల్ నడుపుతున్నారనే అక్కసుతో జిల్లా కలెక్టర్ టీ స్టాల్ మూసివేతకు ఆదేశాలు జారీ చేయడం శోచనీయమని ఆయన అన్నారు. కేటీఆర్ పై అభిమానాన్ని కూడా ఓర్వలేని స్థితిలో అధికారులు ఉండడం సిగ్గుచేటని విమర్శించారు. సిరిసిల్లలో కేటీఆర్ పేరును లేకుండా చేయడం ఎవరి తరము కాదన్న రామ్మోహన్,ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కూర్చున్న కలెక్టరేట్ కార్యాలయం కూడా కేటీఆర్ హయాంలోనే నిర్మించారన్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్లలో నిర్మించిన రోడ్లు, కూడళ్ళు, మెడికల్ కాలేజ్, బతుకమ్మ ఘాట్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలన్ని కేటీఆర్ హయాంలోనే నిర్మించారన్నారు. సిరిసిల్ల అభివృద్ధితో కేటీఆర్ పేరు పెనవేసుకుపోయిందని,అడుగున ప్రజల గుండెల్లో కేటీఆర్ నిలిచి ఉన్నారని ఆయన అన్నారు. టీ స్టాల్ యజమానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని,మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం అయితే ఊరుకోబోమని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

## సోషల్అ మీడియా లో ఆధికారులపై అసత్య ప్రచారం పోస్టులు చేసిన వ్యక్తిపై కేసు.

**- ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్.**

**సూర్య. ఇల్లంతకుంట.**

అధికారుల పై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తూ, రెచ్చ గొట్టే విధంగా పోస్టులు చేసిన మండలం లోని కందికట్కూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి శశిధర్ గౌడ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. కందికట్కూరు గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా,శాంతి భద్రతల సమస్యలు కలిగే విధంగా, పోలీస్ అధికారులతో పరిచయాలు ఉన్నాయని అసత్య ప్రచారం చేస్తున్నా శశిధర్ గౌడ్ పై కేసు నమోదు అయిందని తెలిపారు.సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన పోలీస్ అధికారుల పేరు వాడుకుంటూ దుష్ప్రచారం చేసిన కేసు చేస్తానని హెచ్చరించారు.

**నిరుద్యోగుల ఆకాంక్షలు**

## నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగులకు, గ్రాడ్యుయేట్లకు అపన్న హస్తమందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో దీవించాలని కోరారు.బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీను నిలబెట్టుకునేందుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్ క్యాలెండర్ రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే ఒక రోడ్డు మ్యాప్ ఉండేలా జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను నిలువున ముంచారని, వారిని రోడ్డున పడేశారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో వాడుకొని అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా కేసీఆర్ ఇంట్లో మాత్రం కుటుంబ సభ్యులందరికీ ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు చెబుతున్న మాయమాటలను గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. నిరుద్యోగులకు నిరంతరం నీడలా తోడుగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గ్రాడ్యుయేట్లు గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు. త్వరలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని, ఈ విషయాన్ని గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు గమనించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని రాజేందర్ రావు కోరారు.

## ఆకట్టుకున్న చిన్నారి చత్రపతి శివాజీ వేషాధారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



**ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన పూజారి సముద్రాల వేణుగోపాల చారి మనవడు గుదిమెళ్ళ అశ్వత్ భరద్వాజ్ వేసిన చత్రపతి శివాజీ వేషాధారణ ఆకట్టుకుంది. హైదరాబాద్ లో ఉంటున్న సముద్రాల వేణుగోపాల చారి కూతురు-అల్లుడు రమ్యకృష్ణ-వెంకట భరద్వాజ్ ల కుమారుడైన అశ్వత్ భరద్వాజ్ అస్సాం నర్సరీ మిల్లీ స్కూల్ లో చదువుతున్నాడు.**

**- పివిరావు సూర్య రిపోర్టర్, సెంటినరీ కాలనీ**

### అద్భుతమైన ఆఫర్‌లతో

# టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025ను ప్రారంభించనున్న ఫ్లిప్‌కార్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పవర్డ్ బై భాగస్వామిగా సామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ, కో పవర్డ్ భాగస్వాములుగా లెనోవో సహకారంతో టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025, ఫిబ్రవరి 20వ తేదీన ప్రారంభమవుతుంది. అత్యధికంగా అమ్ముడవుతున్న టాబ్లెట్‌లపై పరిమిత కాలానికి 50% వరకు తగ్గింపుతో పాటు సామ్‌సంగ్, లెనోవో, యాపిల్, రియల్ మీ, వన్ ప్లస్, రెడ్ మీ, ఎంఐ, పోకో, ఇన్ఫినిక్స్ వంటి అగ్ర శ్రేణి బ్రాండ్‌లపై నో-కాస్ట్ ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు, ఉచిత ఓటిటి సబ్‌స్క్రిప్షన్‌ల వంటి అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. ఫ్లిప్‌కార్ట్ యొక్క 'మినిట్స్' సేవ కేవలం 10 నిమిషాల్లోనే ఎంపిక చేసిన పిన్ కోడ్‌లలో అత్యంత వేగవంతమైన డెలివరీలను నిర్ధారిస్తుంది. భారతదేశంలోని ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ ఈ సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025 (టిపిఎల్ 2025) యొక్క మొదటి ఎడిషన్‌ను ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభించనుంది. గత విజయాల ఆధారంగా, టిపిఎల్ 2025, సరసత మరియు లభ్యత పట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను కొనసాగిస్తుంది, అదే సమయంలో ప్రయాణంలో వినోదం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. ఈ ఎడిషన్ అగ్రశ్రేణి టాబ్లెట్‌లపై పరిశ్రమ-ప్రముఖ డీల్‌లను అందిస్తుంది, దీని వలన వినియోగదారులు తమ బడ్జెట్‌ను పెంచకుండా వారి పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. "స్క్రీన్ బడా, సీన్ బడా" అనే నేపథ్యంతో, వినోదం, విద్య మరియు ఉత్పాదకత టాబ్లెట్ అమ్మకాలకు కీలకమైన డ్రైవర్లు అని టిపిఎల్ 2025 హైలైట్ చేస్తుంది, ఓటిటి మరియు స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వినియోగాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. 2023 మరియు 2024లో ప్రధాన క్రికెట్ సీజన్లలో టాబ్లెట్ శోధనలు 16-18% పెరిగాయని ఫ్లిప్‌కార్ట్ డేటా చూపిస్తుంది. ఈ ట్రెండ్‌ను గుర్తించి, టిపిఎల్ 2025 రాబోయే క్రికెట్ ఈవెంట్‌లతో సమానంగా ఉండేలా వ్యూహాత్మకంగా షెడ్యూల్ చేయబడింది, వినియోగదారులకు మెరుగైన వీక్షణ అనుభవం కోసం ప్రీమియం టాబ్లెట్‌లకు ప్రాప్యత ఉండేలా చూసుకుంటుంది. ఫ్లిప్‌కార్ట్ యొక్క టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025లో సామ్‌సంగ్, లెనోవో, యాపిల్, రియల్ మీ, వన్ ప్లస్, రెడ్ మీ, ఎంఐ, పోకో, ఇన్ఫినిక్స్ వంటి అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్‌లు ఉంటాయి, ఇవి కస్టమర్‌లకు విభిన్న ఎంపికలను అందిస్తాయి. అత్యధికంగా అమ్ముడైన టాబ్లెట్‌లపై పరిమిత కాలానికి 50% వరకు తగ్గింపు ఆఫర్‌లను విక్రేతలు ప్రారంభించడంతో, కస్టమర్‌లు బ్రాండ్‌లు అందించే పరిమిత-కాల ధర తగ్గింపులు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు మరియు ఫోలియో కవర్లు మరియు కీబోర్డ్‌ల వంటి టాబ్లెట్ ఉపకరణాలపై ఆకర్షణీయమైన డీల్‌లను ఆస్వాదించవచ్చు.

**- టిపిఎల్ సమయంలో కొన్ని టాప్ డీల్స్ ఈ దిగువ రీతిలో ఉన్నాయి**

సామ్‌సంగ్ గెలాక్సీ టాబ్ ఎస్ 9 రూ. 39,999/- ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. లెనోవో టాబ్ ప్లస్ (11.5" డిస్ప్లే, Octa JBL స్పీకర్లు) రూ. 13,749/- ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. యాపిల్ ఐ పాడ్ 10 వ తరం (10.9" డిస్ప్లే, A14 బయోనిక్ చిప్) రూ. 28,999/-నుండి అందుబాటులో ఉంది. వన్ ప్లస్ పాడ్ గో (8, 11.35" ఐ-కేర్ డిస్ప్లే, డాల్బీ అట్మాస్ సౌండ్) రూ. 15,749 కి పడిపోయిందిలి రియల్ మీ పాడ్ 2 లైట్ (11" స్క్రీన్, 4G సపోర్ట్) రూ. 10,799/-కి అందుబాటులో ఉంది. 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు, యువ నిపుణులు మరియు టెక్ ఔత్సాహికుల నడుమ టాబ్లెట్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను గుర్తించి, ఫ్లిప్‌కార్ట్ టిపిఎల్ ను రూపొందించింది. 2025లో కేవలం డీల్స్‌కు మించి ఫ్లిప్‌కార్ట్ ముందుకు సాగనుంది. షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, వినియోగదారులకుఅనుకూలమైన అనేక ఆవిష్కరణలను ఫ్లిప్‌కార్ట్ ప్రవేశపెట్టింది. వినియోగదారులు రూ. 1,299/- విలువైన టైమ్స్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌ను కేవలం రూ. 699/-కే పొందవచ్చు, దీని ద్వారా వారి కొనుగోళ్లకు అదనపు విలువ జోడించబడుతుంది. ఫ్లిప్‌కార్ట్ యొక్క 'మినిట్స్' అత్యంత వేగవంతమైన డెలివరీలను నిర్ధారిస్తుంది, టాబ్లెట్‌లు 10 నిమిషాల్లో ఎంపిక చేసిన పిన్ కోడ్‌లను చేరుకుంటాయి. షాపింగ్‌ను మరింత ఇంటరాక్టివ్‌గా మరియు ఇబ్బంది లేకుండా చేయడానికి, ఫ్లిప్‌కార్ట్ ఆన్-డిమాండ్ వీడియో అసిస్టెన్స్ ఫీచర్‌ను సైతం అందుబాటులో ఉంచింది, ఇక్కడ నిపుణులైన ఏజెంట్లు కస్టమర్‌లను వారి కొనుగోలు ప్రయాణంలో మార్గనిర్దేశం చేస్తారు, వారు వారి అవసరాలను తీర్చడానికి సరైన టాబ్లెట్‌ను కనుగొంటారని నిర్ధారిస్తారు. అదనంగా, ఫ్లిప్‌కార్ట్ కస్టమర్‌లు తమ పాత టాబ్లెట్‌లను ట్రేడ్ చేయడానికి మరియు నో-కాస్ట్ ఈఎంఐ, బ్యాంక్ ఆఫర్‌లు మరియు ఎక్స్ఛేంజ్ డీల్‌ల నుండి ప్రయోజనం పొందేలా చేయడం ద్వారా సరసతకు ప్రాధాన్యత ఇస్తుంది, ప్రీమియం పరికరాలను విస్తృత ప్రేక్షకులకు అందుబాటులో ఉంచుతుంది. టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ ఇప్పుడు ప్రధాన క్రికెట్ టోర్నమెంట్‌లతో సమలేఖనం చేయబడిన వార్షిక కార్యక్రమం. కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణలు మరియు విలువను అందించడానికి బలమైన నిబద్ధతతో, ఫ్లిప్‌కార్ట్ టిపిఎల్ 2025తో పెద్ద స్క్రీన్‌లు, మెరుగైన అనుభవాలు మరియు అజేయమైన ధరలను ఊహించింది, ఇది ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వార్షిక ఈవెంట్ సిరీస్‌గా మారుతుంది. మరిన్ని వివరాలకు, దయచేసి సందర్శించండి - ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్

# సింగరేణి భూసేకరణపై కలెక్టర్ సమీక్ష సమావేశం

### - మేడిపల్లి భూముల ఎంజాయ్ మెంట్ సర్వే చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి రామగుండం రీజియన్‌లో భూసేకరణపై సెంటినరీ కాలనీ రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. మంథని ఆర్ డిఓ కాసనబోయిన సురేష్, సింగరేణి భూసేకరణ అధికారి శ్రీరాములు, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు లతో భూసేకరణ పై ఆయన చర్చించారు. ఆర్జీ-1,2,3 లో భూసేకరణ గురించి వివరాలు సేకరించారు. ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్ట్ కు బుధవారంపేట ప్రాంతంలో 88 ఎకరాల వ్యవసాయ భూమిని త్వరితగతిన అప్పగించాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు కలెక్టర్ ని కోరారు. ఈ భూమిని అప్పగిస్తే బొగ్గు ఉత్పత్తి ప్రారంభించుకుంటామని ఆయన కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పి.సుమన్, ఆర్జీ-3 ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, భూసేకరణ డిప్యూటీ తహసీల్దార్ జెట్టి తిరుపతి, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శైలజ, తదితరులు పాల్గొన్నారు.



**- రామగిరి ఖిల్లా మేడిపల్లి భూముల ఎంజాయ్‌మెంట్ సర్వే చేయండి**

రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా మేడిపల్లి రెవెన్యూ శివారు లోని భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ కొరకు రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామగిరి ఖిల్లా మేడిపల్లి శివారులో 203.31 ఎకరాల పట్టా, అసైన్డ్ భూములను తీసుకోవాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రాథమిక నోటిఫికేషన్(పిఎన్) జారీ చేసిన విషయం విదితమే. ఈ భూమి తో పాటు ప్రభుత్వ భూమి 39.38 ఎకరాలు తీసుకుంటున్నారు. త్వరితగతిన ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని ఆయన ఆదేశించారు.

## రత్నంపేటలో చత్రపతి శివాజీ జయంతి

**- మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

**సూర్య బోయినపల్లి**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా బోయినిపల్లి మండలం రత్నపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుధ వారం చత్రపతి శివాజి మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటం ఆయన చేసిన న్యాయం సమానత్వం సుపరిపాలన ఆయన యొక్క ఆదర్శాలు గుర్తించుకుంటరు అని అన్నారు.

## ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థికి ఓటేయాలి

**సూర్య, ఇల్లంతకుంట**

బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మానకొండూరు అసెంబ్లీ ఇల్లంతకుంట 378వ బూతు అధ్యక్షుడు వజ్జపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అంజి రెడ్డి సీరియల్ నెంబర్ 1కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ లను కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, మండల ఉపాధ్యక్షులు గుంటి మహేష్, చిమ్మరగొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేయాలి...

**-రాష్ట్ర రిసోర్స్ పర్సన్ దేవేందర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో జరిగిన పనుల పర్యవేక్షణ లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రిసోర్సు పర్సన్ దేవేందర్ అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో 15వ విడత సామాజిక తనిఖీలో భాగంగా పెద్దపల్లి మండల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్పి మాట్లాడారు. సామాజిక తనిఖీల్లో వసతుల కల్పనకు సహకరించాలని అన్నారు. అలాగే ఉపాధి హామీ కింద పూర్తయిన పనులు, నమోదు చేసిన రికార్డులను పరిశీలించాలని అన్నారు. ప్ ఈ సమావేశంలో భాగంగా అంబుడ్స్ మెన్ శరత్ కుమార్, మండల ఎంపీ ఫయాజ్, ఏపీ ఓ రమేష్ బాబు జె ఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్‌లు వెంకటేష్ ,దివ్య, సురేష్ కంప్యూటర్ ఆపరేటర్ సుజాత, డిఆర్పిఎస్ కిషోర్, పంచాయతీ సెక్రెటరీలు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విధులలో చేరిన సింగరేణి డైరెక్టర్ కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం డైరెక్టర్(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు విధులలో చేరారు. ఇటీవల ఇంటర్వ్యూలలో ఆయన డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, తోటి డైరెక్టర్ ల సహకారంతో సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు విధులలో చేరిన సందర్భంగా స్థానిక అధికారులు, సిబ్బంది శాలువాలతో సన్మానించి బోకేలు అందించి అభినందనలు తెలిపారు.

## కుల బహిష్కరణతో బాధితుల ఆవేదన

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం రాముల పల్లి గ్రామానికి చెందిన పలమారు కొమురయ్య కుటుంబాన్ని సామాజిక వర్గానికి చెందిన కుల పెద్ద మనుషులు కులం నుంచి బహిష్కరించాలని కొమురయ్య కుటుంబం ఆవేదనకు గురయ్యారు. ఏమిటి మాకు శిక్ష అంటూ భోరుమని ఏడ్చారు. ఒక భూమి వివాదంలో కొమురయ్య యొక్క కుమారునికి భూమి విషయంలో సంబంధం ఉంది. అని కుల పెద్ద మనుషులు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆవేదనకు గురయ్యారు. కొమురయ్య కుటుంబంతో ఎవరు మాట్లాడకూడదు అని ఎవరైనా మాట్లాడిన 10 వేల రూపాయల దండుగ తీరుస్తాము అని పెద్ద మనుషులు తెలిపారు అన్నారు. ఇలాంటి బాధలు మేము భరించలేకోతున్నామని కొమురయ్య కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా 48 మందికి ఆపరేషన్ జరిపించి ఉచిత బస్ రవాణా కల్పించి బుధవారం కలవచర్ల గ్రామానికి తీసుకురావడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డా.శరణ్య మారుతి యాదవ్ వారిని పలకరిస్తూ ఆపరేషన్ జరిగిన విధానాన్ని, యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఆదర్శ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ వృద్ధాశ్రమం ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్ బ్రెడ్ ప్యాకెట్స్ అందజేయడం జరిగింది. 220 రూపాయలకే ఆపరేషన్ చేయడం చాలా గొప్ప విషయమని బత్తుల శంకర్ అన్నారు. అనంతరం ఆపరేషన్ చేయించుకున్న వారు మరియు వారి కుటుంబ సభ్యులు అన్ని వసతులు ఉచితంగా కల్పించి కంటి ఆపరేషన్ చేయించిన లయన్స్ క్లబ్ సభ్యులకు మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ ప్రభాకర్, లయన్స్ క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.